మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 340 | కర్నూలు | శనివారం జనవరి 10 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# కరోనా సమయంలో కష్టపడి అన్నం పెట్టారు

**'మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలో చెప్పా**
**రాయవరంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**
**గతంలో జగన్ బొమ్మలు ముద్రించడంపై ఆగ్రహం**
**రాజముద్రతో పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు చంద్రబాబు వెల్లడి**

కాకినాడ,జనవరి9(శ్రీచక్ర) కరోనా సమయంలోనూ రైతులు పనిచేసి అందరికీ అన్నం పెట్టారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు.. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతుల భూమి పత్రాలపై జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కాలేదన్నారు. గత ప్రభుత్వ నేతలవి ప్రమాదకరమైన ఆలోచనలని.. 'మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలోనే తాము చెప్పినట్లు గుర్తు చేశారు. రాజముద్ర వేసి పాస్‌బుక్‌లు ఇస్తామని హామీ ఇచ్చామని, దాన్ని ఇప్పుడు నెరవేర్చామని తెలిపారు. గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు ఈనెల 11 వరకు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. ఒక్క రూపాయి అవినీతి లేకుండా చూడాలని అధికారులకు చెప్పా. ఎమ్మార్వోలు, ఆర్డీవోలు, మిగతా సిబ్బంది మనసుపెట్టి పనిచేయాలి. వచ్చే నెలలో మళ్లీ సర్వే చేసి పాస్‌బుక్‌లు ఇస్తాం అన్నారు. ఒక్కసారి ప్రింట్ అయ్యాయంటే ఇక జీరో మిస్టేక్స్ ఉండాలి. భూమికి సంబంధించి 29 అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి. అన్నింటినీ పరిష్కరిస్తున్నాం. 22-ఏ భూములపై వచ్చిన సమస్యలన్నీ తొలగిస్తున్నాం. రైతుల భూరికార్డులన్నీ బ్లాక్‌చైన్‌లో భద్రంగా ఉంటాయి. ఎవరైనా భూకబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటాం. చిన్న చిన్న భూతగాదాలు పెట్టుకోవద్దని ప్రజలందరినీ కోరుతున్నా. కుటుంబసభ్యులు, బంధువులతో వివాదాలు వద్దు. గొడవలు పడి కోర్టులకు వెళ్తే జీవితమంతా ఖర్చయిపోతుంద సీఎం చంద్రబాబు తెలిపారు. అయితే పాసు పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి




చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారానికి సంబంధించి అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాసు పుస్తకాలు తీసుకున్న రైతులంతా సభకు రాకపోవటంపై కలెక్టర్, రెవెన్యూశాఖ అధికారులపై సీఎం మండిపడ్డారు. ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో పారదర్శకత ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'మీ భూమి మీద హక్కు' ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'మీ భూమి - మీ హక్కు'... చేసి చూపించామన్నారు. రైతులకు ఎప్పుడూ అన్యాయం జరగకూడదని అన్నారు. కరోనా సమయంలోనూ పనిచేసి రైతులు అందరికీ అన్నం పెట్టారని గుర్తుచేశారు. ఏపీలో 6,680 ఎకరాల్లో రీ సర్వే చేశామని.. 22.30 లక్షల పాస్ పుస్తకాలు సిద్ధం చేశామని చెప్పారు. గతంలో పట్టాదారు పాసు పుస్తకాలకు జగన్ ఫొటో పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కూటమి



అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని తెలిపారు. ఈ పట్టాదారు పాసు పుస్తకాన్ని ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని తెలిపారు. ఎవరైనా ట్యాంపరింగ్ చేస్తే గుర్తించి శిక్షించే పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# పిఠాపురంలో గొడవలు చేస్తామంటే ఏరిపారేస్తా

**అవాస్తవాలు వైరల్ చేస్తూ చూస్తూ ఊరుకోను**
**శాంతిభద్రతల విషయంలో పోలీసులు కఠినంగా ఉండాలి**
**పట్టణ పారిశుద్ధ్యంపై మున్సిపల్ సిబ్బంది శ్రద్ధ పెట్టాలి**
**పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు ప్రారంభించిన పవన్ కళ్యాణ్**
**సంక్రాంతి అందరి పండుగగా జరుపుకోవాలని పిలుపు**



కాకినాడ,జనవరి9 (శ్రీచక్ర) పపిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా వైరల్ చేస్తున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. పిఠాపురంలో కొబ్బరాకు, తాటాకు పడినా ఏదో జరిగిందని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. అవాస్తవాలను వైరల్ చేయడం మానుకోవాలని హితవు పలికారు. పిఠాపురంలో నిర్వహించిన 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు.. పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుంది. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఇక్కడ కూర్చొని ఏరివేస్తాను. గత ప్రభుత్వంలో బూతులు తిట్టడం, కేసులు పెట్టడం చేశారు. పిఠాపురంలో మళ్లీ అలాంటివి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. శాంతి భద్రతల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. నా మాటలు మెత్తగా.. చేతలు గట్టిగా ఉంటాయి. నన్ను అన్నా.. పార్టీని అన్నా భరిస్తా. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిని మాత్రం క్షమించనని ఘాటుగా హెచ్చరించారు. అంతకుముందు పలు స్టాళ్లను మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌తో కలిసి ఆయన సందర్శించారు. పిఠాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామా కావాలన్నారు ఈ పండుగ అన్ని మతాలు జరుపుకొనే స్థాయికి ఎదగాలి. తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రజల ప్రేమను తీసుకెళ్లాలి. అక్కడి సోదరీమణులను సంక్రాంతికి ఆహ్వానించి.. వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యాన్ని రుచి చూపాలి. సంక్రాంతి అంటే కోడిపందేలు, జూదాలు మాత్రమే కాదు. ఈ సరదాలను నేను కాదనడం లేదు.. చేసేవాళ్లు చేసుకోండి. కానీ వాటికే పరిమితం కాకూడదన్నారు. పిఠాపురం.. దేశానికి చాలా కీలకమైన శక్తిపీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఇక్కడి నుంచి నేను పోటీ చేయడం భగవంతుడి సంకల్పం. పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పనిచేస్తా. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరిశ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తాను. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరం. కూటమి నేతలు పొత్తులను బలహీనం చేసే ప్రయత్నం చేయొద్దు. ప్రజలను ఎలా కాపాడాలి అనే అంశంపై నాకు, చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందని పవన్ అన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన సొంత నియోజకవర్గం కాకినాడ జిల్లా పిఠాపురంలో పర్యటిస్తున్నారు.. అయితే, స్థానిక అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు పవన్.. పిఠాపురం మున్సిపల్ కమిషనర్‌తో పాటు డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం కమిషనర్ వ్యవహారశైలిని ఆయన తప్పుబట్టారు. కాలనీల్లో పేరుకుపోయిన చెత్త, అపరిశుభ్ర పరిస్థితులను చూసి పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలు ఇంత చెత్తగా ఉంటే అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉంటాయి? నేను అయితే ఇలాంటి చోట ఒక్క రోజు కూడా ఉండలేను. అసలు నేను చీపురు పట్టి రోడ్లు తుడవాలా? అంటూ అధికారులను నిలదీశారు. ఇక, పిఠాపురంలో పారిశుధ్య నిర్వహణ విఫలమవుతున్న నేపథ్యంలో.. 'గుడ్ మార్నింగ్ పిఠాపురం' కార్యక్రమాన్ని కూడా తానే స్వయంగా నిర్వహించాలా? అని పవన్ తీవ్రంగా ప్రశ్నించారు. ప్రజలకు కనీస సదుపాయాలు అందించడంలో మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. పిఠాపురం అభివృద్ధి కోసం పాడా పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకటించినా, దాని అమలు విషయంలో వేగం లేకపోతే ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు. అవసరమైతే రాజకీయ-పరమైన అడ్మినిస్ట్రేషన్ నిర్ణయాలు తీసుకోలేరా? అభివృద్ధి కోసం ప్రభుత్వం గట్టి అడుగులు వేయొద్దా? అని అధికార పార్టీ నేతలను, యంత్రాంగాన్ని నిలదీశారు.కాలనీల్లో నడుచుకుంటూ సమస్యలు తెలుసుకున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా, పవన్ కల్యాణ్ పిఠాపురం కాలనీల్లో నడుచుకుంటూ వెళ్లి స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, చెత్త నిర్వహణ, మౌలిక వసతుల కొరతపై ప్రజలు చెప్పిన అంశాలను ఆయన నోట్ చేసుకున్నారు. అయితే, పిఠాపురం పారిశుధ్య వ్యవస్థను వెంటనే మెరుగుపర్చాలని, అధికార యంత్రాంగం ప్రజల అవసరాలకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలి

**పండగల విశిష్టతను బాగా చాటాలి**
**సంక్రాంతి అంటే నాకు ఎంతో ఇష్టం**
**ఇందిర పుణ్యమా అని రాజకీయాల్లోకి వచ్చా**
**విశాఖ సంక్రాంతి సంబరాల్లో వెంకయ్యనాయుడు**

విశాఖపట్నం,జనవరి9 ): భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలని.. భారతీయ వంటలు అందరూ తినాలని దేశ ప్రజలకు మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. మన పండగల విశిష్టతను చాటాలన్నారు. సంక్రాంతి పండగ అంటే తనకు చాలా ఇష్టమన్నారు. విశాఖపట్నంపై తనకు ఎంతో ప్రేమ ఉందని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సంక్రాంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తాను ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థినని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. తెలుగు రైతుల పండగ సంక్రాంతి.. తెలుగు వారి లోగిళ్లలో ఇది పెద్ద పండగని వెంకయ్యనాయుడు అభివర్ణించారు. ఫల సాయాన్ని అందించే వ్యవసాయాన్ని ఎప్పుడూ మర్చిపోకూడని ప్రజలకు ఆయన హితవు పలికారు. అలాగే జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను, మాతృభాషను మర్చిపోకూడదని చెప్పారు. ప్రజలకు అర్థమయ్యే భాషలో పరిపాలన చేయాలంటూ ప్రభుత్వాలకు ఆయన సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు నేర్పించాలంటూ ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కీలక సూచన చేశారు.విద్యార్థి దశలో ఎన్నో పోరాటాలు చేశానని.. జైలుకు సైతం వెళ్లానని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఆమె కారణంగానే తాను రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. స్వతంత్ర భారతదేశంలో ఆత్మ నిర్భర భారత్ కోసం అందరూ కృషి చేయాలని వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. ప్రపంచంలో నాలుగో వంతు జీడీపీ భారతదేశానిదేనని పేర్కొన్నారు. పశు సంపద ఎంత బాగుంటే జాతీయ సంపద కూడా అంత బాగుంటుందన్నారు. ఆత్మ నిర్భర భారత్ ముందు.. ఎవరు ఎన్ని సుంకాలు వేసినా ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. అందుకే ఆత్మ నిర్భర భారత్ అని ప్రధాని నరేంద్ర మోదీ అంటున్నారని వివరించారు. తాను రైతు బిడ్డగా పుట్టానని.. అందుకే రైతులు అంటే తనకు చాలా అభిమానమన్నారు.



# రాయచోటి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**మంత్రి నారా లోకేశ్‌తో మండిపల్లి భేటీ**
**అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ**

అమరావతి,జనవరి 9(శ్రీచక్ర) : రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని విద్య, ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రానున్న మూడేళ్లలో రాయచోటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్‌తో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇద్దరు మంత్రులు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, ఐటీ, స్కిల్ డెవలవ్‌మెంట్ రంగాల్లో రాయచోటికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. రాయచోటిలో విద్యా సంస్థలు, ఐటీ కాలేజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత శాఖల నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.



# ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వామ్యం కండి

**మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్యం మా లక్ష్యం**
**వైద్యారోగ్య శాఖ అధికారుల వర్క్‌షాపులో మంత్రి సత్యకుమార్**

విజయవాడ,జనవరి 9(శ్రీచక్ర) : ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి నత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏపీ వ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు, బోధనాస్పత్రుల ప్రిన్సిపాళ్లతో మంత్రి.. ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్య, విద్య అందించాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో వైద్య రంగంలో ప్రతికూలతలు ఎదుర్కొంటూనే సేవలందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపీ, ఐపీ, ఇతర సేవలు గతంతో పోలిస్తే



12శాతం పెరిగాయని చెప్పుకొచ్చారు. రోగులు అధిక శాతం ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా చేయగలిగామని వ్యాఖ్యానించారు. డాక్టర్లు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. కింది స్థాయిలో 28శాతం అవినీతి ఉందని తెలుస్తోందన్నారు. పారిశుధ్యంలో ఇంకా మార్పు రావాల్సి ఉందని తెలిపారు. బోధనాస్పత్రుల్లో అనుమతించిన బెడ్లు 500 వరకూ ఉంటున్నాయని వివరించారు. ఆస్పత్రుల్లో రోగులకు సరిపడా మంచాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు

# సంపాదకీయం

## భారత్ చుట్టూ సమస్యలు

ప్రపంచ రాజకీయాల్లో మార్పు సంకేతాలు కనిపించాయి. ప్రపంచం ఒక కొత్త అధ్యాయం దిశగా కదులుతున్నట్టు అనిపించింది. కొత్త నిర్మాణాన్ని రూపొందించే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్‌లో ఈ ఏడాది జరిగే ఎన్నికలు ఆయా దేశాల అంతర్గత అంశాలు మాత్రమే కాదు. ఈ ఎన్నికలు దక్షిణాసియా స్థిరత్వం, భారత భద్రతా సమస్యలు, ప్రాంతీయ సమతుల్యత వంటి అంశాలతో లోతుగా ముడిపడి ఉన్నాయి. మరోవైపు, యుక్రెయిన్–రష్యా యుద్ధం ఇకపై యూరప్‌కు మాత్రమే పరిమితమైన వివాదం కాదు. ఇది ప్రపంచ ఇంధన సరఫరాలు, ఆహార భద్రత, అంతర్జాతీయ నైతిక విలువలకు తీవ్రమైన పరీక్షగా మారింది. భారత్ ఇప్పటివరకూ చర్చలు, సమన్వయం, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి విధానాన్ని అనుసరిస్తోంది. భారత్ స్పష్టంగా ఏదో ఓవైపు ఉండాల్సి వస్తుందా? భారత్ చాలాకాలంగా 'బహుళ ధ్రువ ప్రపంచ క్రమం' గురించి మాట్లాడుతోంది. అంటే అధికారం కొన్ని దేశాల చేతుల్లో మాత్రమే కేంద్రీకృతమై ఉండని ప్రపంచం. అయితే 'బహుళ ధ్రువ ప్రపంచం' అనేది ఒక ఆలోచన మాత్రమేనా, లేదా అది నిజంగా వాస్తవ రూపం దాల్చగలదా? ఈ చర్చలో భారత్ – చైనా సంబంధాలు కూడా కేంద్రబిందువయ్యాయి. ఒకవైపు, రెండు దేశాలు ఆర్థికపరంగా ఒకదానిమీద ఒకటి బాగా ఆధారపడి ఉన్నాయి. మరోవైపు సరిహద్దు ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. వ్యూహాత్మక అపనమ్మకం పెరుగుతోంది. చర్చలకు మార్గాలు తెరిచే ఉన్నప్పటికీ, అదే సమయంలో అపనమ్మకం స్పష్టంగా ఉంది. భారత విదేశాంగ విధానం కూడా ఆర్థిక రంగంలో కొత్త దశలోకి ప్రవేశించింది. అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ప్రారంభమవుతున్నాయి. అమెరికాతో వాణిజ్య సంబంధాల్లో సవాళ్లు కొనసాగుతున్నాయి. గత ఏడాది ప్రారంభంలో, డోనల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన్ను కలిసిన మొదటి నలుగురు ప్రపంచ నాయకులలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఒకరు. ఈ సమావేశంలో మోదీని తన ''గొప్ప స్నేహితుడు'' అని ట్రంప్ అభివర్ణించారు. అయితే కొన్నినెలలుగా మోదీ, ట్రంప్ మధ్య సంబంధాలు ట్రంప్ మొదటి పదవీకాలంలో కనిపించినంతగా లేవు. ఈ మారుతున్న వాతావరణంలో ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై రెండు రకాల సుంకాలను విధించింది. ఒకటి వాణిజ్య కారణాలతో, ఇంకొకటి రష్యా నుంచి చమురు కొంటున్నందుకు. భారత్‌పై అమెరికా మొత్తం 50 శాతం సుంకాలు విధించింది. ఆసియా దేశాలలో విధించిన అత్యధిక సుంకం ఇది. ఆస్ట్రేలియాతో చర్చలు మంచిస్థాయిలో ఉన్నాయి. న్యూజీలాండ్, ఒమన్‌లతో ఒప్పందాలు కుదిరాయి. యూకేతో యూరోపియన్ యూనియన్‌తో, ఆ తర్వాత అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదిరితే భారత్‌కు చాలా ఉపశమనం కలుగుతుంది.. నేపాల్‌లో సార్వత్రిక ఎన్నికలు 2026 మార్చి 5న జరగనున్నాయి. బంగ్లాదేశ్‌లో 2026 ఫిబ్రవరి 12న ఎన్నికలు జరుగుతాయి. రెండూ భారత్‌కు పొరుగు దేశాలు, వ్యూహాత్మకంగా ముఖ్యమైనవిగా పరిగణిస్తారు. ఇటీవలి సంవత్సరాలలో, ఈ రెండు దేశాలతో భారత సంబంధాలు మునుపటిలా సజావుగా లేవు. మరి.. నేపాల్, బంగ్లాదేశ్‌లో ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వాలు ఏర్పడితే, భారత్ తన సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి అవకాశం దక్కుతుందా? బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరిగిన సంఘటనలను పరిగణనలోకి తీసుకుంటే అక్కడి ఎన్నికలు భారత్‌కు చాలా ముఖ్యమైనవి" ఎన్నికల తర్వాత ఏ కొత్త ప్రభుత్వం ఏర్పడినా, భారత్ దానితో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నించాలని ఆయన భావిస్తున్నారు. షేక్ హసీనా ప్రభుత్వాన్ని ప్రస్తావిస్తూ, ఆ సమయంలో రెండు దేశాల మధ్య సంబంధాలు చాలా బలంగా ఉన్నాయన్నారు. కానీ, భారత్ ఒక పెద్ద వ్యూహాత్మక తప్పు చేసిందనే వాదన ఉంది, షేక్ హసీనా అధికారంలో ఉన్నప్పుడు సంబంధాలు చాలా బాగుండేవి. కానీ, బీఎన్‌పీ, ప్రతిపక్ష పార్టీలతో సంబంధాలకు ప్రయత్నించకపోవడం తప్పు. ఒకప్పుడు మనకు మంచి పొరుగు దేశం, మిత్రుడైన బంగ్లాదేశ్‌ను ఇపుడు మనం కోల్పోయాం. ఇప్పుడు తీసుకురావడం చాలా ముఖ్యం" అని అన్నారు. భారత్ తన విదేశాంగ, వాణిజ్య విధానంలో వైవిధ్యాన్ని కొనసాగించాలని ఆమె సూచించారు. భారత్ అనేక దేశాలతో సంబంధాలను కొనసాగించాలి, ఏదేని విషయం కోసం ఒకే దేశంపై ఆధారపడకుండా ఉండాలి. ఒకే దేశంపై ఆధారపడితే, అది సమస్యలను సృష్టించవచ్చు'' అన్నారు అర్పితా ముఖర్జీ. భారత్ చాలాకాలంగా రష్యాతో మంచి సంబంధాన్ని కలిగి ఉంది. చైనా ప్రపంచ సూపర్ పవర్‌గా మారుతోంది. కీలకమైన ఖనిజాలు, ఆయుధాలలో దాని పాత్రను చాలా ఉంది, అమెరికా ఎజెండాను పరిశీలిస్తే, అది 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' అంటే 'మాగా'. ఈ ఎజెండా కింద, అది దాదాపు అన్ని దేశాలపై సుంకాలను విధించింది'' అమెరికా సుంకాలు విధించినప్పుడు, ఎవరు మిత్రుడు, ఎవరు శత్రువు అని చూడలేదుభారత్ ఎల్లప్పుడూ చైనాతో మంచి, బలమైన సంబంధాలను కొనసాగించాలి. వాణిజ్య సమతుల్యత మనకు వ్యతిరేకంగా ఉండటమే. ప్రస్తుత కాలంలో అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్‌తో వ్యవహరించడంలో ఏ దేశ విదేశాంగ విధానానికైనా పెద్ద పరీక్షే. 2023లో అధ్యక్షుడు బైడెన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని యూఎస్ పర్యటనకు ఆహ్వానించారు. చాలా తక్కువ మంది ప్రపంచ నాయకులకు దక్కిన గౌరవమది" అని ఆయన గుర్తుచేశారు. ప్రధాని మోదీ అయినా లేదా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అయినా, ప్రతి ఒక్కరికీ వారి సొంత అహం ఉంటుంది. కానీ, అతిపెద్ద అహం ట్రంప్. ఆ అహాన్ని ఎవరు డీల్ చేస్తారు, ఎలా చేస్తారనేది ప్రశ్న. బ్రిటన్ దీన్ని చేయగలిగింది

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రముఖులు





నంద్యాల, జనవరి 9(శ్రీచక్ర): నంద్యాల పట్టణం బొమ్మలసత్రం లోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో శుక్రవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని నంద్యాల ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిచి 2026 నూతన ఆంగ్ల నామ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ ప్రధమనందీశ్వర దేవస్థానం పాలక మండలి చైర్మన్ సి. వెంకట చలం బాబు, పాలకమండలి సభ్యులు, శ్రీశైల దేవస్థానం పాలకమండలి డైరెక్టర్ జిల్లెల్ల శ్రీదేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి. జిల్లెల్ల శ్రీరాములు, నంద్యాల పార్లమెంట్ జనసేన ఇంచార్జి భవనాసి శ్రీనివాసులు ( భవనాసి వాసు), సీనియర్ న్యాయవాది, మాజీ సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. శంకరయ్య. మూలమఠం శ్రీ భీమలింగేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ పసుపులేటి నారాయణ, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు పులి కొండన్న, నంద్యాల మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున గుప్తా, ఆర్యవైశ్య సంఘం నంద్యాల జిల్లా నాయకులు భవనాసి మహేష్, మారం. వినయ్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, చక్రధర్, గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ కాటంరెడ్డి తులశీశ్వరరెడ్డి, బి ఎస్ ఎన్ ఎన్ సలహా కమిటీ మెంబర్ పెరుమాళ్ళ విజయకుమార్ తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసి కొన్ని సమస్యలు ఆమె దృష్టికి తెచ్చారు. వాటిని పరిష్కరిస్థానని ఆమె హామీ ఇచ్చారు.

# గత వైసీపీ పాలనలో రూ. 5 వేల వాలంటీర్ జాబ్ తో నిరుద్యోగులను మోసం చేశారు

**రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు పనిచేస్తున్నారు**

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలోని మెగా జాబ్ మేళాకు విశేష స్పందన**





నంద్యాల, జనవరి 9(శ్రీచక్ర): గత వైసీపీ ఇదేళ్ళ పాలనలో ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని, డిగ్రీ, పీజీలాంటి ఉన్నత చదువులు పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు కేవలం రూ. 5 వేల గౌరవ వేతనం గల సచివాలయ వాలంటరీలు ఇచ్చి చేతులు దులుపుకొని మోసం చేశానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల శ్రీ రామకృష్ణ పీ జీ కళాశాల ఆవరణలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్. జి. రామకృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను తరిమికొట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐ టీ శాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నారని, రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారని, ఈ రెండేళ్ల కాలంలోనే సీఎం చంద్రబాబుపై నమ్మకంతో బహుళజాతి కంపెనీలు, బడా పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతూ లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు, వారి పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వచ్చి కొన్ని పరిశ్రమలు కూడా ప్రారంభించారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తాను రాష్ట్ర యూత్ నాయకురాలుగా ఉన్న సమయంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలని ఎన్నో ఉద్యమాలు చేశానని గుర్తు చేసుకున్నారు. తాను పార్లమెంట్ పరిధిలో ఎక్కడికి వెళ్లినా అక్కా ఉద్యోగం కావాలి, యువత తల్లిదండ్రులు అమ్మా మా అబ్బాయికి ఏ దైన ఉద్యోగం ఇప్పుంచు అని అడుగుతున్నారు. అందరికి ప్రభుత్వ ఉద్యోగం సాధ్యం కాదు కాబట్టి దేశంలోనే పేరున్న ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి నంద్యాలలో నా యువతీ, యువకుల కోసం మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఇక్కడికి వచ్చిన కంపెనీ ప్రతినిధులు జాబ్ మేళాకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఉద్యోగం చూపే బాధ్యత తీసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. తాను మొదట జాబ్ చేశానని, నా నెల జీతం రూ. 14,640 వేలు అని ఆమె గుర్తు చేసుకున్నారు. అమ్మా నాన్నలను కష్టపెట్టవద్దని, స్థానికంగానే అనుకోకుండా ఎక్కడ ఉద్యోగం వచ్చినా వెళ్లి కష్టపడి పనిచేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. నా నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్థానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన దిగ్గజ కంపెనీలు టెక్ మహేంద్ర, టాటా ఎలక్ట్రానిక్, ఏ యూ స్మాల్ పైనాన్స్ బ్యాంక్, ప్రీమియర్ ఎనర్జీ స్ తదితర 18 కంపెనీలు 800 జాబ్ లు కల్పించేలా ఆయా కంపెనీల ప్రతినిధుల బృందాలు నంద్యాల నిరుద్యోగ యువత నుంచి బయోడేటా తీసుకొని ఇంటర్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాండ్ స్పెస్ టెక్నో సి ఈ ఓ సుధీర్ అన్నే, వికాస్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లాచా రావు, ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఎం. ఇంతియాజ్ అహమ్మద్, డైరెచర్ అకాడమిక్ ఓవర్చిస్ రిట్ పుట్ ప్రతినిధి సంతోష్ కేసన, టీ ఈ జి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగ సుధీర్, శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల డైరెక్టర్ ప్రగతి, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, బనగానపల్లె అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి బి వి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక ప్రవచనాలతోనే యువతకు మార్గదర్శనం:మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్





కర్నూలు, జనవరి 09 (శ్రీచక్ర): నేటి పోటీ ప్రపంచంలో తప్పుదారి పడుతున్నటువంటి యువతను సన్మార్గంలోకి తీసుకురావడానికి ఆధ్యాత్మిక ప్రవచనాలు మార్గదర్శకంగా నిలుస్తాయని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు ప్రముఖ ప్రవచనకర్త శ్రీ శ్రీ శ్రీ మద్దిపర్తి పద్మాకర్ గారి 403 వ శ్రీ మద్ భాగవత సప్తాహం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పిల్లలకు, యువతకు చిన్న వయసు నుంచే ఆధ్యాత్మిక చింతన ఆధ్యాత్మిక అలవాట్లు నేర్పించగలిగితే వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసిన వారమవుతమన్నారు. పద్మాకర్ స్వామి వంటి వారు కర్నూలుకు రావడం కర్నూలు నేల అదృష్టమని, ఆయన శిష్యులు ఎంతోమంది శిధిలావస్థకు చేరుకున్న ఆలయాలను జీర్ణోదరణ చేశారన్నారు. అటువంటి కార్యక్రమం ఎవరు చేసినా తన వంతు సహకారం అందిస్తానని టీజీ తెలిపారు. పాడుబడిన ఆలయాలకు జీర్ణోదరణకు మనం 25 శాతం నిధులు పెడితే 75% నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని ఆయన తెలిపారు. మన ప్రాంతంలో ఎక్కడ జీర్ణోదరణకు అవసరమైన దేవాలయాలను గుర్తిస్తే మంత్రి భరత్ ద్వారా నిధులు విడుదల చేయిస్తానని టీజీ వెంకటేష్ తెలిపారు. అంతేకాకుండా శిధిలాలయాలకు సమకూర్చవలసిన 25 శాతం నిధులు కూడా తాము సొంతంగా భరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్థానికంగా ఉండే ప్రజలు అటువంటి దేవాలయాలను గుర్తించి ఆ దేవాలయ కమిటీ వారిని తీసుకుని తనను సంప్రదించాలని కోరారు. స్వామీజీ ప్రవచనాల కార్యక్రమానికి సంబంధించి ఎటువంటి పబ్లిసిటీ లేకపోయినా ఇంత మంది జనం రావడం ప్రజల్లో పెరుగుతున్న ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనం అన్నారు. వారం రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమాన్ని నగర ప్రజలందరూ ఎంతగానో ఆస్వాదించారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ఎవరు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన తన వంతు సహకారాన్ని అందిస్తానని టీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్, హరికృష్ణ రెడ్డి, డాక్టర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మఠంలో స్వర్ణ పల్లకోత్సవం



మంత్రాలయం, జనవరి 9,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిమఠంలో శుక్రవారం శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనం అర్చకులు జయతీర్థ స్వామి, వేదవ్యాస స్వామి, సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని స్వర్ణ పల్లకి లో ఉంచి అశేష భక్తుల నడుమ, భాజా భజంత్రీలు , మంగళ వాయిద్యాల మధ్య , శ్రీ రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు, గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు. సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు. వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి వారు శేష వస్త్రం, పుష్ప, ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్ శ్రీనాథ్ ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ధార్మికఅధికారిశ్రీపతిస్వామి, శ్రీమఠంసెక్యూరిటీ ఇంచార్జీర మేష్‌స్వామి, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి బీమా పాలసి..ప్రజలకు భరోసా...

**-ఎల్ఐసి ఏజెంట్ల కు ఇబ్బందులు లేకుండా చూస్తాం.**

**-ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి ఘన స్వాగతం పలికిన లియాఫి**





మంత్రాలయం, జనవరి 9,(శ్రీచక్ర) :ఎల్ఐసి బీమా పాలసి. .ప్రజలకు ఎంతో భరోసా గా ఉంటుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రాలయం మండల కేంద్రంలోని హెచ్ ఆర్ బి కళ్యాణ మండపం లో నిర్వహించిన లైఫ్ ఇన్సూరెన్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫి) కడప డివిజన్ ఆధ్వర్యంలో విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాజరైన ఎమ్మెల్యే కు లియాఫి అధ్యక్షులు జయభారతి రెడ్డి, కమిటీ సభ్యులు బోకే అందజేసి పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మాట్లాడుతూ, 1956లో ప్రారంభమైన ఈ సంస్థ రూ 5 లక్షల రూపాయలతో ప్రారంభమై ఈ రోజు నాటికి ఈ సంస్థ దాదాపు రూ. 50 లక్షల కోట్లతో అభివృద్ధి చెందడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరి కి ఎల్ఐసి భీమ ఉండటం వల్ల ఎదైనా ప్రమాదం జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు ఎల్ఐసి అండగా నిలవడం జరుగుతుందని వివరించారు. అంతే కాకుండా 50 వేల రూపాయలు మించి కమిషన్ పొందే ఏజెంట్ల కు రేషన్ కార్డు తొలగిపోవడం దారుణమన్నారు. దీనికి తోడు ప్రోపోషన్ ట్యాక్స్ పేరుతో ఏజెంట్ల ఎదుర్కొంటున్న సమస్యలను వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కు శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కావున ప్రతి ఒక్కరూ మీకు తొచ్చినంత లో ఎల్ఐసి పాలసీ తీసుకుంటే కుటుంబానికి మేలు చేసిన వారవు తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తదితరులు ఉన్నారు.

# ముగిసిన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ క్రికెట్ పోటీలు



కర్నూలు స్పోర్ట్స్, జనవరి 9 (శ్రీచక్ర) : గత నాలుగు రోజులుగా స్థానిక అవుట్ డోర్ స్టేడియం స్టేడియంలో జరుగుతున్న ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను అందజేశారు. కర్నూలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ క్రికెట్ పోటీలో ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన జట్టు ప్రథమ బహుమతి సాధించగా, కర్నూలు నియోజకవర్గానికి చెందిన జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి మనస్సుకు నిర్మలత్వాన్నిస్తుంది

## గోపూజతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

## తి.తి.దే. డాక్టర్ మల్లు వేంకట రెడ్డి





సంజామల, జనవరి 9 (శ్రీచక్ర): భక్తి మనస్సుకు నిర్మలత్వాన్ని కలిగిస్తుందని, నిర్మలమైన మనస్సే దేవుని నిలయమని తిరుమల తిరుపతి దేవస్థానము లు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహలు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సంజామల మండలం, కానాల గ్రామం, బి. సి. కాలనీలోని శ్రీరామాలయం నందు గత నాలుగు రోజులనుండి నిర్వహిస్తున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజులపాటు ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారమండలి సభ్యులు పులి గోవర్ధన్ రెడ్డి, సిద్ది పవన్ కుమార్ రెడ్డి, భజన మండలి సభ్యులు ముడియం కృష్ణుడు, ఎద్దుల రామకృష్ణుడు,బయటపాటి తిరుపాలు, బొడ్డుమీద నాగన్న, బత్తుల బాలతిమ్మయ్య, గడ్డంరాజా,తలారిమురళి,ధన్నవాడ రామాంజనేయులు, మహానందిగారి శివరామ స్వామి,చెన్నంపల్లివెంకటేశ్వర్లుతదితరులుపాల్గొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న భక్తులందరికీ ఆలయ కమిటీ ప్రసాద వితరణ చేశారు.

# నైపుణ్యం పోర్టల్ లో నిర్దేశించిన లక్ష్యం మేరకు రిజిస్ట్రేషన్ లు, ఏఐ ఇంటర్వ్యూ లు పూర్తిచేయాలి

## ఇండస్ట్రీ కనెక్ట్ కింద సాంకేతిక విద్య అభ్యసించిన విద్యార్థులకు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, జనవరి 09 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నైపుణ్యం పోర్టల్ లో నిర్దేశించిన లక్ష్యం మేరకు రిజిస్ట్రేషన్ లు, ఏఐ ఇంటర్వ్యూ లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్కిల్ డెవలప్మెంట్, ఇండస్ట్రీ కనెక్ట్ తదితర అంశాలపై జిల్లా ఉపాధి కల్పనాధికారి, స్కిల్ డెవలప్మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నైపుణ్యం పోర్టల్ ద్వారా జిల్లాలో 5000 రిజిస్ట్రేషన్లు, 5000 ఏఐ ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఎంతవరకు లక్ష్యాలు సాధించారని కలెక్టర్ స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆరా తీశారు.. ఇప్పటి వరకు 5166 రిజిస్ట్రేషన్ లు, 1937 ంఎ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు స్కిల్ డెవలప్మెంట్ అధికారి వివరించారు. సంక్రాంతి లోపు లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే నిరుద్యోగ యువత కోసం ప్రతి నెల నాలుగు జాబ్ మేళాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.స్కిల్ హబ్ లలో నిరంతరం శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి, ఉపాధి,ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇండస్ట్రీ కనెక్ట్ కింద పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల్లో చదివిన యువతకు ఇండస్ట్రీలతో టై అప్ చేసి ఆయా పరిశ్రమలకు అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించే విధంగా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు ఇచ్చేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో సీపీఓ భారతి, జిల్లా ఉపాధికల్పనాధికారి దీప్తి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# శ్రీ మఠంలో శంబాల సినీ హీరోయిన్ అర్చన ఐయ్యర్

మంత్రాలయం , జనవరి 9(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం తెలుగు సినిమా శంబాల హీరోయిన్ అర్చన ఐయ్యర్ కుటుంబ సభ్యులతో శుక్రవారం మంత్రాలయం కు వచ్చారు. ఆమె ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వారి వెంట మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున , టిడిపి పట్టణ అధ్యక్షులు వరదరాజు , కౌతాళం టీడీపీ మండలాధ్యక్షులు సురేష్ నాయుడు , టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# కార్మికుల శ్రమతో నగరానికి ప్రత్యేక గుర్తింపు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## సకాలంలో వేతనాలు, పనిముట్లు, హైజిన్ కిట్లు

## ఉచిత జీవిత బీమాలో నమోదు అవసరం

కర్నూలు, జనవరి 09 (శ్రీచక్ర): పారిశుద్ధ్య కార్మికుల అంకితభావం, నిరంతర శ్రమ వల్లనే నగరానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం కల్లూరు ముజఫర్‌నగర్, బళ్లారి చౌరస్తా, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్, ముజఫర్‌నగర్ వద్ద కార్మికులతో కాసేపు మాట్లాడారు. పారిశుద్ధ్య పనుల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల సహకారం, వేతనాల అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్మికులు సూచించిన అంశాలను విన్నా కమిషనర్, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్మికులకు సంబంధించిన వేతనాలు సకాలంలో అందేలా తమ పరిధిలోని ప్రక్రియలను సమయానికి పూర్తి చేస్తున్నామని తెలిపారు. అవసరమైన పనిముట్లు ఇప్పటికే పంపిణీ చేశామని, మిగిలినవాటిని త్వరలో అందజేస్తామని చెప్పారు. ఆయిల్, సోప్ వంటి హైజిన్ కిట్లు ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయని, ప్రక్రియ పూర్తైన వెంటనే వాటిని పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ యాక్సిస్ బ్యాంకుతో కలిసి ప్రత్యేక బీమా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కమిషనర్ వివరించారు. యాక్సిస్ బ్యాంకు ద్వారా వేతనం పొందుతున్న కార్మికుడు ప్రమాదవశాత్తూ మరణిస్తే రెగ్యులర్ వర్కర్‌కు రూ.1 కోటి, ఆప్కాస్ ఉద్యోగికి రూ.20 లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు. సాధారణ మరణం సంభవించినా రెగ్యులర్ వర్కర్‌కు రూ.20 లక్షలు, ఆప్కాస్ ఉద్యోగికి రూ.2 లక్షల బీమా లభిస్తుందన్నారు. అదనంగా ఏడాదికి రూ.2,499 చెల్లిస్తే రూ.3 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చని, అలాగే ఏడాదికి రూ.6,000 చెల్లిస్తే కుటుంబ సభ్యులంతా రూ.3 లక్షల వరకు వైద్య సదుపాయం పొందవచ్చని వివరించారు. ఈ బీమా సౌకర్యాలు పొందేందుకు కార్మికులందరూ యాక్సిస్ బ్యాంకు ద్వారా వేతనాలు పొందే విధంగా ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్మికుల సంక్షేమానికి నగరపాలక సంస్థ తొలి ప్రాధాన్యత ఇస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి నాగప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి పండగ ఆఫర్లు అంటూ సైబర్ మోసాలు

## ఫేక్ షాపింగ్ ల ఆఫర్లు, పండుగ డిస్కౌంట్ల పేరుతో మోసాలు

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, జనవరి 09 (శ్రీచక్ర): సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ఆన్‌లైన్ షాపింగ్, రీచార్జ్ లు, ట్రావెల్ బుకింగ్‌లు , "భారీ డిస్కౌంట్", "లిమిటెడ్ టైం ఆఫర్", "సంక్రాంతి స్పెషల్ గిఫ్ట్" ఫేక్ షాపింగ్ ఆఫర్లు, పండుగ డిస్కౌంట్, నకిలీ వెబ్ సైట్ల ద్వారా భారీ తగ్గింపు అని చూపించి మోసం చేస్తారని ఇలా ఆఫర్ల పేరుతో ఆకర్షణీయమైన సందేశాలతో ప్రజలను మభ్యపెడుతూ సైబర్ నేరగాళ్లు మోసం చేసే ప్రయత్నం చేస్తారని, కాబట్టి జాగ్రత్తగా ఉండాలని , సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు శుక్రవారం తెలిపారు. నకిలీ వెబ్‌సైట్లు, ఫేక్ షాపింగ్ యాప్‌లు, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనలు, చిష్ట్రజీబిబంజూజూ మరియు ాటూల ద్వారా వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం, ాఖలను పొందేందుకు ప్రయత్నిస్తుంటారన్నారు. చెల్లింపుల కోసం నకిలీ యాప్‌లు, క్యూఆర్ కోడ్‌లను కూడా ఉపయోగిస్తుంటారన్నారు. కొంతమంది మోసగాళ్లు ముందుగా తక్కువ ధర చూపించి చెల్లింపు చేసిన తర్వాత పూర్తిగా కనుమరుగవుతుంటారన్నారు. ప్రత్యేకంగా ఆన్‌లైన్ లక్కీ డ్రా కూపన్లు, ఉచిత బహుమతుల పేరుతో లింకులు పంపి మొబైల్‌లో మాల్వేర్ ఇన్‌స్టాల్ అయ్యేలా చేసి డేటా దోపిడీ చేస్తుంటారన్నారు. దీని వల్ల ఖాతాల నుంచి డబ్బు మాయం కావడం, సోషల్ మీడియా అకౌంట్లు హ్యాక్ కావడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయన్నారు. జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:తెలియని ఆఫర్ లింకుల పై క్లిక్ చేయవద్దు. అనధికారిక వెబ్‌సైట్లు, యాప్‌ల ద్వారా కొనుగోళ్లు చేయవద్దు.ాఖలు, అఎఎ, బ్యాంక్ వివరాలు ఎవరికీ ఇవ్వవద్దు. అధికారిక షాపింగ్ యాప్‌లు/వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించండి. సోషల్ మీడియాలో కనిపించే అతిగా తక్కువ ధరల ఆఫర్లను నమ్మవద్దు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫోన్ చేయాలి లేదా లిలిలి.ఇఎవతీఇతీతిఎవ.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి. సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలంటే సైబర్ మోసాల పట్ల అప్రమత్తత అత్యవసరమని, జాగ్రత్తే భద్రత అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత చైతన్యవంతం కావాలి

## సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్

## ఏపీ ఎస్పీ డి యస్ పి మహబూబ్ బాషా





కర్నూలు, జనవరి 09 (శ్రీచక్ర): జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూరు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా, మేధా, ప్రతిభా పోటీలు సెయింట్ జోసెఫ్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ "లేవండి! మేల్కొలపండి! మరియు లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగవద్దు!" అని యువతను ప్రోత్సహించిన వివేకానందుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, నేటి యువత తమ శక్తి సామర్థ్యాలను, ఆలోచనలను దేశ నిర్మాణానికి ఉపయోగించాలని,సామాజిక మార్పులో యువత పాత్ర ఎంతో కీలకమైనదని వారి ఉత్సాహం, నైపుణ్యాలు దేశ పురోగతికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ఏపీ ఎస్పీ డి యస్ పి మహబూబ్ బాషా మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత డ్రగ్స్, ఆల్కహాల్, పొగాకు, గుట్కా వంటి చెడు వ్యాసనాలకు ఆకర్షితులు కాకూడదని వాటివల్ల జాతి నిర్వీర్యం అవుతుందని, కావున దురవ్యాసనాలకు దూరం గా ఉండాలని తెలిపారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి ప్రసంగిస్తూ యువతలో నైపుణ్యాభివృద్ధి, విజ్ఞానం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో ఇటువంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. లయన్స్ జిల్లా గవర్నర్ అడ్వైసర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ లీగల్ సర్వీస్ యూనిట్ మెంబెర్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ప్రసంగిస్తూ స్వామి వివేకానందుడి బోధనలు యువతలో ఐక్యత, ఆత్మవిశ్వాసం, ఆధ్యాత్మిక చింతన అభివృద్ధి చేయటం, అందరూ దేశభక్తి కలిగి ఉండి, మన సంస్కృతి పట్ల గర్వపడాలనే సందేశాన్ని ఇస్తాయన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి రాధిక, కళాశాల కన్వీనర్ శ్రావణి, జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రహదారులపై జంతువులు వదిలితే కఠిన చర్యలు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## 30 మంది జంతు యజమానులకు జరిమానా

## డాగ్ షెల్టర్ నిర్మాణ పనులు ప్రారంభం





కర్నూలు, జనవరి 09 (శ్రీచక్ర): నగరంలో రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో జంతువులను వదిలి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. శుక్రవారం ముజఫర్‌నగర్ ప్రాంతంలో బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తున్న పశువులను గుర్తించి, సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశానికి తరలించారు. జంతువులను బహిరంగంగా వదిలిన యజమానులపై ఒక్కో జంతువుకు రూ.500 చొప్పున జరిమానా విధించి, ఇకపై జంతువులను రహదారులపై వదలబోమని లిఖితపూర్వక హామీ తీసుకోవాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌కు కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా నగరంలోని విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ప్రార్థనా మందిరాలు వంటి జనసమ్మర్ద ప్రాంతాల్లో ప్రజలకు ప్రమాదంగా మారుతున్న వీధి కుక్కలను నియంత్రించేందుకు గార్గేయపురం డంప్‌యార్డులో పనులు ప్రారంభించిన డాగ్ షెల్టర్‌ను కమిషనర్ పరిశీలించారు. అక్కడే కొనసాగుతున్న బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించి, ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బయో మైనింగ్ ద్వారా వేరు చేసిన వ్యర్థాలను సిమెంట్ కంపెనీలకు తక్షణమే తరలించాలని, 15 ఎకరాల విస్తీర్ణంలో బయో మైనింగ్ ద్వారా ఖాళీ అయ్యే స్థలాన్ని వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు వినియోగించాల్సి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారులపై జంతువులను వదలడం నిషేధించామని తెలిపారు. అనేకసార్లు హెచ్చరించినప్పటికీ ముజఫర్‌నగర్ ప్రాంతంలో జంతువులను బహిరంగంగా వదిలిన 30 మంది యజమానులకు రూ.500 చొప్పున జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. జరిమానాతో పాటు ఇకపై జంతువులను వదిలితే గోశాలలకు తరలింపునకు అంగీకరిస్తూ యజమానుల నుంచి లిఖితపూర్వక హామీ పత్రాలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గార్గేయపురం డంప్‌యార్డులో డాగ్ షెల్టర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేసి జనసమ్మర్ద ప్రాంతాల్లో ఉన్న ప్రమాదకర వీధి కుక్కలను అక్కడికి తరలిస్తామని కమిషనర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఈ చర్యలను వేగవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగప్రసాద్, డీఈఈలు గిరిరాజ్, పవన్‌కుమార్ రెడ్డి, ఏఈ జనార్ధన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర

శనివారం జనవరి 10 2026

# అభివృద్ధి, సంక్షేమం విషయంలో 'తగ్గేదే లేదు..'

పేద విద్యార్థులకు మెరుగైన వసతులే లక్ష్యంగా పనిచేస్తాం

ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం

నారాయణవనం జడ్పీ హైస్కూల్ లో ఫ్లోరింగ్ కు భూమిపూజ



వరదయ్యపాలెం జనవరి 9(శ్రీ చక్ర)జడ్పీ నిధులు రూ. 4 లక్షల తో పాఠశాల కు ఫ్లోరింగ్ నిర్మాణంనిధులు తేవడంలో జడ్పీటీసీ కోనేటి సుమన్ కుమార్ కీలక పాత్రసత్యవేడు నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ విషయంలో తగ్గేది లేదని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం నారాయణవనం జడ్పీ హైస్కూల్ లో జడ్పీ నిధులు రూ. 4.00 లక్షలు తో నిర్మించ తలపెట్టిన ఫ్లోరింగ్ నిర్మాణానికి జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం, జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ లకు విద్యార్థులు, ఉపాధ్యాయులు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తో కలిసి ఎమ్మెల్యే, జడ్పీటీసీ సభ్యులు భూమి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. పాఠశాల అభివృద్ధికి నిధులు తేవడంలో కీలక పాత్ర పోషించిన జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ కు టీచర్లు, విద్యార్థులు ధన్యవాదములు తెలిపారు. అనంతరం పాఠశాలలో మినీ ఆడిటోరియం నిర్మాణ దాత టాసా కంపెనీ మేనేజర్ మురుగేషన్ ను ఎమ్మెల్యే ఆదిమూలం ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చే రీతిలో పరిష్కారం చూపెందుకే ప్రజాదర్బార్.బుచ్చినాయుడు



కంద్రిగ, జనవరి 9(శ్రీచక్ర):ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి అదిమూలం ప్రజల నుండి వినతులను స్వీకరించారు. మొత్తం 210 అర్జీలు అందినట్టు అధికారులు తెలిపారు. వీటిలో రెవిన్యూ సంబంధితవి 180, సంక్షేమం మరియు అభివృద్ధి సమస్యలు 30 ఉన్నట్లు వెల్లడించారు. అర్జీలను నిర్దిష్ట సమయానికి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెప్పారు. సమస్యలు పరిష్కారం దిశగా వేగంగా ముందుకు సాగుతామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అర్జీదారులు కూడా మంచి జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంకు విచ్చేసిన అదిమూలంకు ఆయన అభిమానులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ వెంకటరత్నమ్మ, డీవీఎంసీ మెంబెర్లు గుత్తి త్యాగరాజు, తలారి అయ్యప్ప, ఏపీఓ దేవర, ఏపీఎం మునెయ్య, ఇతర శాఖల అధికారులు ఎంపీపీ, సర్పంచ్లు, ఇతర ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చే నియోజకవర్గస్థాయిలో ఏపీ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం క్యాలెండరు ఆవిష్కరణ.బుచ్చినాయుడు



కంద్రిగ, జనవరి 9(శ్రీచక్ర):సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి అదిమూలం చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం (ఏపీ దాస్) 2026 క్యాలెండర్ బి ఎన్ కే ప్రజా దర్బార్‌లో ఆవిష్కరించబడింది. తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ వెంకటరత్నమ్మ, ఏపిఓ దేవరీ, ఏపీఎం మునెయ్య ల సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ బొప్పన రమేష్ ప్రత్యేక అతిథిగా పాల్గొని అధికారులకు క్యాలెండరు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదిమూలం మాట్లాడుతూ, "నా గెలుపులో దేవాంగుల శ్రమ ఉంది. దేవాంగులకు నేను ఎప్పుడూ అండగా ఉంటాను" అని తెలిపారు. డీవీఎంసీ మెంబర్‌గా గుత్తి త్యాగరాజు నియామకం కూడా ఇదే నిబద్ధతలో భాగమని ఆయన పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని అన్నారు. అదిమూలం మాట్లాడుతూ, దేవాంగుల సేవా భావం, నైతికత, శ్రమ ఎప్పుడూ గుర్తింపు పొందుతుందన్నారు. అన్న ఎన్టీఆర్‌కు తోడుగా దేవాంగులు నిలబడ్డారని, ఈ సంబంధం మరింత బలపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అత్యుత్తమ పోలీస్ స్టేషన్ గా పెద్దకడుబూరు మండల పోలీస్ స్టేషన్ ఎంపిక,

పెద్దకడుమూరు, జనవరి, 9, జి. మోహన్ రెడ్డి (శ్రీ చక్ర- ప్రతినిధి) :-పెద్దకడుబూరు పోలీస్ స్టేషన్ ను రాష్ట్రంలోనే అత్యుత్తమ పోలీస్‌స్టేషన్‌గా ఎంపికైంది. డీజీపీ నుండి సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న డిఐజి , కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్, డిఎస్పీ భార్గవి, సిఐ మంజునాథ్, ఎస్సై నిరంజన్ రెడ్డి. పెద్దకడుబూరు పోలీస్‌స్టేషన్ రాష్ట్రంలోనే అత్యుత్తమ పోలీస్‌స్టేషన్‌గా ఎంపిక కాబడినది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ అవార్డును ప్రకటించడం జరిగినది. 2025 వ సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ లోని ఉత్తమ పోలీసు స్టేషన్ గా కర్నూలు జిల్లాలోని పెద్దకడుబూరు మండలం పోలీసుస్టేషన్ గా గుర్తించడం జరిగినది. ఈ సంధర్బంగా సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును శుక్రవారం విజయవాడ మంగళగిరిలో ఏపీ హెడ్‌క్వార్టర్‌లో రాష్ట్ర డీజీపీ శ్రీ హరిష్ కుమార్ గుప్తా ఐపియస్ గారి చేతుల మీదుగా డిఐజి , కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.ఏ. మంజునాథ్ , పెద్దకడబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ వీరిని అభినందించారు. జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం జిల్లా పోలీస్‌శాఖకు గర్వకారణమని కొనియాడారు. టెక్నాలజీని వినియోగించి లా అండ్ ఆర్డర్‌ను పకడ్బందీగా



Certificate of Excellence

MINISTRY OF HOME AFFAIRS

The Ministry of Home Affairs is pleased to declare Peddakadubur Police Station of Kurnool District as the best Police Station of Andhra Pradesh in the Annual Ranking of Police Stations for 2025.



నిర్వహించాలని డీజీపీ సూచించారు. డిఐజి , కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ నేరాల అదుపు, నేర నియంత్రణ, సీసీ కెమెరాలు, త్వరితగతిన కేసుల దర్యాప్తు మొదలైన వాటి వల్ల ఈ అవార్డుకు పెద్దకడుబూరుపోలీస్‌స్టేషన్‌కుఎంప?8 7:54 జూఎ, 9/1/20268 +91 97038 60909: ఎంపికైందన్నారు. పెద్దకడుబూరు పోలీసులు నేర నియంత్రణ, కేసుల దర్యాప్తు పరిష్కారం, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యల్లో భాగంగా చురుగ్గా పనిచేశారన్నారు. ఈ కారణంగా పెద్ద కడుబూరు పోలీస్ స్టేషన్ కు అవార్డు దక్కడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. దేశంలో పది పోలీసు స్టేషన్‌లు ఈ అవార్డులకు ఎంపిక కాగా, రాష్ట్రం నుంచి పెద్దకడుబూరు పోలీస్ స్టేషన్ కు ఆ ఘనత దక్కిందని , కేంద్రం హోం శాఖ అవార్డుకు పెద్దకడుబూరు పోలీసు స్టేషన్ ఎంపిక కావటం గర్వంగా ఉందన్నారు. పోలీస్ శాఖ సమష్టి కృషితోనే సాధ్యమైంది అని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, తెలిపారు. డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, ఎమ్మిగనూరు డిఎస్పీ, కోసిగి సిఐ, పెద్దకడుబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి, సిబ్బందికి పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా పోలీసు యంత్రాంగం అభినందనలు తెలిపారు.

## ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు







రామచంద్రపురం, జనవరి 9( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణం ముచ్చిమిల్లి లో ఉన్న ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ భారతదేశం పండుగల దేశం అని, సంక్రాంతి తెలుగువారందరికి వైభవోపేతమైన పండుగ అన్నారు. అనంతరం ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆర్డీఓ దేవరకొండ అఖిల మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలు తెలియపరిచేలా అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పండుగల ప్రాముఖ్యతను తెలియజేసే ఉద్దేశ్యంతో ప్రతీ పండుగ సంప్రదాయబద్దంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడరన్ ప్రైమరీ విద్యార్థులు ప్రదర్శన సంక్రాంతి కోలహలం తీసుకునివచ్చిందని అభినందించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కి నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆర్డీఓ అఖిల, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ హిమజ బహుమతులు అందజేసారు. స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా ప్రదాత శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి సత్యం






రామచంద్రపురం, జనవరి 9( శ్రీచక్ర)విద్యా వికాసమే సమాజ అభివృద్ధికి పునాది అన్న నమ్మకంతో తన సర్వస్వాన్ని విద్యార్థుల భవిష్యత్తుకు అంకితం చేసిన మహానుభావుడు శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు అని మంత్రి సుభాష్ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. కొనియాడారు. శ్రీ కృతి వెంటి పేర్రాజు పంతులు 17వ సంస్మరణ దినోత్సవం సభ శుక్రవారం కృత్తివెంటి విద్యా ట్రస్ట్ బోర్డు, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు అధ్యక్షతన వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ విద్య కోసం 96 ఎకరాల భూమిని దానం చేసి చరిత్ర సృష్టించిన ఆ మహనీయుని సంస్మరణ సభను ఈ రోజు ఘనంగా నిర్వహించడం ఆనందకరమన్నారు. స్వార్థరహితంగా సమాజ హితాన్ని కాంక్షించి చేసిన ఆయన త్యాగం తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. నేటి తరానికి విద్య ఎంత అవసరమో గుర్తించి, ఆ దిశగా పేర్రాజు పంతులు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కృత్తివెంటి పేర్రాజు పంతులు పేరు పెట్టేలా మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ ఒక వ్యక్తి జీవితం ముగిసినా, ఆయన ఆలోచనలు, ఆదర్శాలు చిరకాలం నిలిచిపోతాయని, ఆ కోవలోనే పేర్రాజు పంతులు ఉన్నారని అన్నారు. ప్రస్తుత కాలంలో కృత్తివెంటి పేర్రాజు పంతులు లాంటి దాతలు అరుదని అయన చేసిన దానం రాష్ట్రానికే గర్వకారణమని సభలో తెలిపారు. ఈ సంస్మరణ సభలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సిరిగినీడి దుర్గాప్రసాద్, శివరామకృష్ణ, బండి స్వామి, నరాల సురేష్, అంపోలు సత్యనారాయణ, కొండపల్లి రవికుమార్, తదితరులు ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు, ట్రస్ట్ లో పనిచేస్తున్న ఆయాలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ మహనీయుని విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకుని డ్వాక్రా మహిళలు అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే కోనేటి అదిమూలంబుచ్చినాయుడు



కంద్రిగ, జనవరి 09(శ్రీచక్ర):డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సమర్థంగా ఉపయోగించుకుని ఆర్థికంగా ముందుకు రావాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి అదిమూలం అన్నారు. ప్రభుత్వ ఆశయాలను వివరిస్తూ వేసిన రంగవల్లులు అందరినీ ఆకట్టుకుంది. పండుగ వాతావరణం నెలకొంది. బుచ్చినాయుడు కంద్రిగ మండలంలో నిర్వహించిన మహిళా శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన, స్వయం సహాయ సంఘాలు గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. వెలుగు పథకాలను ఏపీఎం మునెయ్య వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు చిన్న వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో ముందడుగు వేస్తే కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగవుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే రుణాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, వినియోగదారుల చేరిక వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అధికారులందరూలసమన్వ యంతో పనిచేసి ప్రతి మహిళా సభ్యురాలు లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, ఎంపీడీఓ వెంకటరత్నమ్మ, డీవీఎంసీ మెంబర్లు గుత్తి త్యాగరాజు, అయ్యప్ప, స్వయం సహాయ సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావిల్ రవాణా పై నిఘా పెంచుతాం..., తహసీల్దార్ కటారి. జయ జయ రావు...,



కోట : జనవరి 9 (శ్రీ చక్ర):అక్రమంగా గ్రావెల్ ను తరలించకుండా నిఘా పెంచుతామని కోట తాహసిల్దార్ కటారి.జయ జయ రావు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం కటారి.జయ జయ రావు మాట్లాడుతూ కోట మండలంలోని కొండుగుంట అడవుల్లో ఉన్న విలువైన గ్రావిల్ అక్రమ రవాణాకు గురికాకుండా నిఘా పెంచుతామని అన్నారు. కొండుగుంట, రాఘ వాపురం, కేశవరం గ్రామాల్లో తాహసిల్దార్ కటారి.జయ జయ రావు ఆదేశాలు మేరకు ఆర్ ఐ ప్రసాద్, వి ఆర్ ఓ పోలయ్య లు శుక్రవారం సంఘటనా స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే పలు చోట్ల అనుమతులు ఉన్నాయని తెలుపుతూ మరి కొన్ని చోట్ల అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో అనుమతులు లేకుండా గ్రావెల్ ను తరలిస్తే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రసాద్, వి ఆర్ ఓ పోలయ్య లు ఉన్నారు

## హైకోర్టు సర్క్యులర్ ను తక్షణమే రద్దు చేయాలి

కోట :జనవరి 9 (శ్రీ చక్ర): హైకోర్టు సర్క్యులర్ ను తక్షణమే రద్దు చేయాలని కోట న్యాయవాదులు అత్తికాయల. మోహన్, మధు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని సివిల్ మెజిస్ట్రేట్ కోర్టు నందు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. అనంతరం కోర్టు బయట న్యాయవాదులు విలేఖర్లుతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన సర్క్యులర్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జూనియర్ అడ్వకేట్ ల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన న్యాయమిత్ర స్టైపండ్ ను తక్షణమే అమలు చేయాలన్నారు. అదేవిధంగా అడ్వకేట్ల భద్రత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టాన్ని అమలు చేయాలని తెలిపారు. అంతేకాకుండా అడ్వకేట్లకు ఆరోగ్య భీమా అందించడానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అత్తికాయల. మోహన్, మధు, రామచంద్రయ్య, సురేష్, దాసరి అశోక్ కాంబ్లే, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## పోలిశెట్టి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలు రొట్టెలు పంపిణీ.





రామచంద్రపురం, జనవరి 9 ( శ్రీచక్ర) శ్రీపోలిశెట్టి లక్ష్మిసుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. ఈమేరకు శుక్రవారం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీపోలిశెట్టి చంద్రశేఖర్ సూచన మేరకు రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ లో,పట్టణ జనసేన నాయకుల పర్యవేక్షణలో ఈకార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల 9వ తేదీన విధిగా పంపిణిచేసే పాలు,రొట్టెలు, యధావిధిగా శుక్రవారం గర్భిణీస్త్రీలకు, బాలింతలకు, ఆసుపత్రిలో ఇతర రోగులకు,అందజేశారు. ఈకార్యక్రమంలో పోలిశెట్టి శ్రీనివాస్, అంకం శ్రీనివాసు, పెదబాబు, పలువురు ధోనీసేన శ్రేణులు అభిమానులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మార్కాపురం సబ్ జడ్జి కోర్ట్( ఏ జి పి ) ంఉఖ గా నాగేంద్ర రాజు నియామకం



మార్కాపురం జనవరి 9 (శ్రీ చక్ర)మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ ఏజీ.పీ గా తర్లుపాడు కు చెందినన్యాయవాది వనపర్తి నాగేంద్రరాజునియకమయ్యారుబి. ఈ మేరకు శుక్రవారం ఉదయం బాధ్యతలు. చేపట్టారుప్రభుత్వానికి సంబంధించిన సివిల్ కేసులలో న్యాయ సలహాలు ఇవ్వడంతో పాటు,ప్రభుత్వం తరుపున కోర్టులో వాదనలువినిపించునున్నారు. మూడేళ్ల పాటు ఈయన ఆ పదవిలో కొనసాగనున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏజీ పీనాగేంద్ర రాజు మాట్లాడుతూ తన పదవి రాకకు సహకరించిన మార్కాపురం ఓఒం కందుల నారాయణ రెడ్డి గారికి ప్రత్యేకనీగా కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్ధవంతనీగా నిర్వర్తిస్తాననీ నాగేంద్ర రాజు అన్నారు. బిఈ సందర్భంగా నూతనఏపీ.జీ.బీ.కి పలువురు సీనియర్ ఁ జూనియర్ న్యాయవాదులు కలిసి అభినందనలు తెలిపారు.

## సంక్రాతి వేళ చైనా మాంజా నిషేదించండి - ఆనందంగా పండుగ జరుపుకోండి

నిజామాబాద్ , జనవరి 9 (శ్రీచక్ర) : సంక్రాతి పండుగ సందర్భంగా ఎక్కడ చూసిన పిల్లలు గాలిపటాలు ఎగురవేయడం ఆనవాయితీ అయింది. అందులో భాగంగా ప్రాణాలను హాని కలిగించే చైనా మాంజా ( దారాలు ) వాదద్దని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా కల్చరల్, హెరిటేజ్ సెల్ చైర్మన్ వెల్మల్ శ్రావణ్ పేర్కొన్నారు. తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారి ఆదేశాల మేరకు సంక్రాతి పండుగ సందర్భంగా జాగ్రత్తలు పాటిస్తూ ప్రభుత్వ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే నేడు పిల్లలు, పెద్దల ఆరోగ్యం కోసం సమాజానికి హాని కలిగించే చైనా మాంజా ను నిషేధించి, నూలు పోగు దారాన్ని వాడాలని పేర్కొన్నారు. 1966 పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం చైనా మాంజాను అమ్మిన కొనుగోలు చేసిన నేరం అని వివరించారు. అనంతరం పిల్లలకు ముగ్గులు పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రధానము చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

**మంత్రి సుభాష్చంద్ర సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి**

**కొత్తూరు టిక్కో గృహాల్లో ముందస్తు సంక్రాంతి శోభ**

**ఘనంగా మన ఇల్లు - మన సంక్రాంతి సంబరాలు**





రామచంద్రపురం, జనవరి 9( శ్రీచక్ర)భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అత్యంత ముఖ్యమైన పండుగ సంక్రాంతి ముందస్తుగా కొత్తూరు టిట్కో గ్రహాల్లో సంక్రాంతి శోభను తెచ్చిపెట్టింది. శుక్రవారం రామచంద్రపురం కొత్తూరులోని టిడ్కో గృహ సముదాయంలో జరిగిన మన ఇల్లు- మన సంక్రాంతి సంబరాల్లో మంత్రి సుభాస్ తండ్రి సత్యం, మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకునే సంక్రాంతి పండుగ సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర ప్రేమను పెంపొందిస్తుందని అయన అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ అనే మూడు రోజుల పండుగలు మన గ్రామీణ జీవనశైలిని, పశుసంపద ప్రాధాన్యతను గుర్తుచేస్తాయని తెలిపారు. మన సాంప్రదాయాలు, ఆచారాలు, సంస్కృతిని కాపాడుకుంటూ పండుగలను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని వాసంశెట్టి సత్యం కోర్యా. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ నేటి యువత మన సంప్రదాయాల విలువను అర్థం చేసుకుని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, శ్రేయస్సు నింపాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొని విజేతలైన వారికి ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. దీంతో అక్కడ చక్కని పండుగ వాతావరణం నెలకొంది. ఈ సంబరాల్లో మున్సిపల్ కమిషనర్ రాజు, సి ఎల్ టి సి బిందు మాధవి, ఏఈ వివేక్, కూటమి పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కొండేపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



మార్కాపురం జనవరి 9 ( శ్రీ చక్ర )మార్కాపురం. రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయించిన పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత స్టడీ మెటీరియల్ ను పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలోరాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు)రాష్ట్ర ఉపాధ్యక్షులు కాగుటూరి ఎర్రయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరము కూడా పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందించడం జరిగిందన్నారు. అందులో 80 శాతం ప్రశ్నలు రావడం జరిగిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సంక్షేమమే కాకుండా విద్యార్థుల యొక్క భవిష్యత్తును కూడా దృష్టిలో ఉంచుకొని పదవ తరగతి విద్యార్థులకు సంఘ నాయకులు ప్రతి పాఠశాలకు ఉచితంగా మార్కాపురం జిల్లాలోని 21 మండలాలలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు, ఏపీ మోడల్ స్కూల్స్, కేజీబీవీ పాఠశాలలకు రెండు చొప్పున అందజేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఆర్థిక కార్యదర్శి సిహెచ్ గాలయ్య, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ ఎన్.కె యూనస్ షరీఫ్,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు డోల శ్యామలాదేవి, మండల శాఖ అధ్యక్షులు అక్కల నారాయణ, పట్టణ శాఖ ఉపాధ్యక్షులు కె. ఫ్రాన్సిస్, అధ్యక్షులు జే రాంబాబు, జిల్లా సిపిఎస్ కన్వీనర్ పోలిశెట్టి అల్లూరయ్య, పట్టణ శాఖ ఉపాధ్యక్షురాలు, బి జ్యోతి, కార్యదర్శి ఎం సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో 'హెల్తియం మెడిటెక్' పరిశ్రమ విస్తరణ





శ్రీసిటీ,జనవరి 09(శ్రీచక్ర):భారతదేశంలోని ప్రముఖ వైద్య పరికరాల తయారీ సంస్థ హెల్తియం మెడిటెక్ శ్రీసిటీలోని తన తయారీ యూనిట్ ను విస్తరించింది. నూతన విస్తరణ యూనిట్‌ను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఇతర ప్రముఖుల సమక్షంలో హెల్తియం సీఈఓ అనీష్ బఫ్నా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనీష్ బఫ్నా మాట్లాడుతూ,ఈ విస్తరణ భారత్ ఆరోగ్య రంగంలో స్వయం సమృద్ధిని పెంపొందించడంలో తమ నిబద్ధతను చాటుతుందన్నారు. ఇక్కడ నాణ్యమైన వైద్య పరికరాల తయారీ ద్వారా దిగుమతులను తగ్గించడంతో పాటు, దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా రోగులకు అత్యాధునిక సాంకేతికత అందించగలుగుతామని చెప్పారు. అలాగే, తమ సంస్థలో మహిళలే అధికంగా పని చేస్తున్నారని,ఇది మహిళా సాధికారత,సమగ్ర అభివృద్ధిపై తమ నిబద్ధతను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. హెల్తియం మెడ్‌టెక్ విస్తరణ పట్ల హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఈ విస్తరణ శ్రీసిటీలో ఆరోగ్య సంరక్షణ తయారీ రంగంలో పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందన్నారు. నూతన ఆవిష్కరణలు, గ్లోబల్ పోటీ సామర్థ్యానికి కేంద్రంగా శ్రీసిటీని తీర్చిదిద్దాలన్న తమ దృష్టికి ఇది సాక్ష్యంగా నిలుస్తుందని అని తెలిపారు. హెల్తియం మెడ్‌టెక్ సంస్థ 2012 లో శ్రీసిటీ ఎస్ఈజెడ్ లో కంపెనీ స్థాపించి స్యూటర్లు, మెష్‌లను తయారు చేస్తోంది. ఈ విస్తరణతో ఉత్పత్తి సామర్థ్యం నెలకు 1.3 లక్షల డజన్ల నుంచి 2.8 లక్షల డజన్లకు పెరుగనుంది. గాయాల మూసివేత పరికరాలు,శస్త్రచికిత్స స్యూటర్లు, మెష్‌లు తదితర ఆధునిక వైద్య ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి. హెల్తియం ఉత్పత్తులు భారతదేశంతో పాటు యూరప్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా సహా 90కి పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఈ విస్తరణతో ఉద్యోగావకాశాలు రెట్టింపు కానుంది. భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు గణనీయమైన సహకారం అందించడం దిశగా ఈ విస్తరణ ఒక కీలక మైలురాయిగా నిలుస్తోంది. అదే సమయంలో, ఆధునిక తయారీకి ప్రాధాన్య గమ్యస్థానంగా శ్రీసిటీ పాత్రను మరింత బలపరుస్తోంది.

## ఘనంగా సాయి బాలాజీ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి



మార్కాపురం జనవరి 9 ( శ్రీ చక్ర)మార్కాపురం తర్లుపాడు రోడ్లో లో గల సాయి బాలాజీ స్కూల్లోసంక్రాంతి. ఉత్సవాల్లో. సతీష్మఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నెల్లూరు జిల్లా పరిశీలకులు జంకి వెంకట్ రెడ్డిపాల్గొన్నారు అనంతరంసంబరాల్లో భాగంగా చిన్నారులు పలు వేష దారులతో అందర్నీ ఆకట్టుకున్నారు. సంక్రాంతి సంబరాలు భాగంగా విద్యార్థులు ముగ్గులు కూడా వేశారు. అనంతరం జరిగిన సభలో సంక్రాంతి సందర్భంగా పాఠశాల లోని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సంఘం మార్కాపురం జిల్లా అధ్యక్షుడి గా గొంట్ల కృష్ణ,ఆశీర్వదించిన పెనుగొండ వాసవి మాత పీఠాధిపతి



మార్కాపురం జనవరి 9 (శ్రీ చక్ర )మార్కాపురం. ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సంఘం మార్కాపురం జిల్లా అధ్యక్షుడిగా వాసవి వృద్ధాశ్రమం అధ్యక్షులు గోంట్ల కృష్ణ నియమితులయ్యారు. ఈయన ఎన్నికను రాష్ట్ర అధ్యక్షు లు రవికుమార్ నామినేట్ చేయగా సభ్యులుఏకగ్రీవంగాఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా గొంట్ల కృష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకం తో. ఇచ్చిన బాధ్యత కున్యాయంచేస్తానని తెలిపారు. నాతోటి మిత్రులందరికీ కలుపుకొని పోతానని జర్నలిస్టు సంక్షేమానికి తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. ఎలాంటి వివాదాలు లేకుండా సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని ఏ సమస్యనైనా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారమయ్యే విధంగా చూస్తానని అన్నారు. ప్రతి విషయాన్ని రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు..

## శ్రీసిటీలో జీఎస్టీ 2.0 సంస్కరణలు, ఆడిటర్ల పాత్రపై అవగాహన సదస్సు

శ్రీసిటీ, జనవరి 09(శ్రీచక్ర):"జీఎస్టీ 2.0 భారతదేశ పరోక్ష పన్నుల వ్యవస్థకు రీసెట్ లాంటిది. ఇది పన్ను రేట్ల సరళీకరణ, కఠినమైన నిబంధనలతో పాటు వివాదాలను వేగంగా పరిష్కరిస్తుంది. ఆడిటర్లకు ఇది కేవలం తనిఖీలకే కాకుండా సలహాదారుగా, రిస్క్ మేనేజ్‌మెంట్, డిజిటల్ అనుసరణలో కొత్త బాధ్యతలను కల్పిస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ గుంటూరు ఆడిట్ కమిషనరేట్ కమిషనర్ పీ. ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సవరణలు, ఆడిటర్ల పాత్రపై అవగాహన పెంచేందుకు కేంద్ర పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డు (సిబిఐసి), శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం శ్రీసిటీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తిరుపతి రీజియన్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ నాగరాజ్ సభకు ఆనంద్ కుమార్ ను పరిచయం చేసి, ఈ సమావేశం యొక్క ఉద్దేశ్యాన్ని వివరించారు. అలాగే ఉపన్యాసం అనంతరం ఆయనతో నేరుగా చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సదస్సులో పాల్గొన్న వారిని కోరారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, కమిషనర్ తో తనకున్న దీర్ఘకాల అనుబంధాన్ని మరియు శ్రీసిటీ ప్రారంభ దశలో ఆయన అందించిన విలువైన సేవలను గుర్తుచేశారు. ఇటువంటి అవగాహన సదస్సులు వ్యాపార సంస్థలకు, ముఖ్యంగా బహుళజాతి యూనిట్లకు విధాన మార్పులను సులభంగా, సమర్థవంతంగా అమలు చేసేందుకు ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. సదస్సులో ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, 2025 సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్టీ 2.0 ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ 2047 దృక్పథానికి ప్రతిరూపమని పేర్కొన్నారు. 5 శాతం, 18 శాతం అనే రెండు స్లాబ్‌లతో కూడిన నూతన పన్ను విధానం ఇంటి ఖర్చులను తగ్గించడంతో పాటు సుస్థిర ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని వివరించారు. మెరుగైన ఈ-ఇన్వాయిసింగ్ విధానం, వేగవంతమైన రీఫండ్‌లు, కాగితరహిత ఆడిట్‌లతో అనుసరణ (కంప్లయన్స్) సులభమైందని, పన్ను ఎగవేతకు అడ్డుకట్ట పడుతోందని తెలిపారు. అంతేకాక,ఈ సంస్కరణలు ఆడిటర్ల పాత్రను కూడా కొత్త దిశలో నిర్వచించాయని పేర్కొన్నారు. సాధారణ తనిఖీలకు మాత్రమే పరిమితం కాకుండా, ఇకపై ఆడిటర్లు వ్యూహాత్మక సలహాదారులుగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. మార్పుల దశలో కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, జీఎస్టీ 2.0 పారదర్శకతను, పోటీతత్వాన్ని, సమగ్ర వృద్ధిని ప్రోత్సహిస్తూ, ప్రధాన మంత్రి చేసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యాపార అనుకూల వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడంలో శ్రీసిటీ తన నిబద్ధతను మరోసారి చాటుకుంది.

# సిగరెట్ అలవాటు ఉందా, రోజూ ఇవి రెండు తినండి - ఊహించని మార్పు..!!



సిగరెట్ అలవాటు ఆరోగ్యానికి హానికరం. దీని కారణంగా ఊపిరి తిత్తుల పై దుష్ప్రభావం కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయినా ఈ అలవాటును చాలామంది వదులుకోలేకపో తున్నారు. సిగరెట్ మానేసినప్పుడు రోజు రోజుకి శరీరంలో ఎన్నో మార్పులు వస్తాయని అధ్యయనా లు స్పష్టం చేస్తున్నాయి. సిగరెట్ అలవాటు ఉన్నవారు ప్రతీ రోజు నానబెట్టిన బాదం పప్పును తొక్కతో సహా తినటం ప్రారంభిస్తే నెల రోజుల్లోనే ఊహించని మార్పు కనిపిస్తుందని ప్రకృతి వైద్య ప్రముఖులు స్పష్టం చేస్తున్నారు. సిగరెట్ ఎప్పటి నుంచో అలవాటు ఉన్నవారు ఒక్క సారిగా మానుకోలేరు. మానేసే ప్రయత్నం చేసినా తిరిగి ప్రారంభించన వారి సంఖ్య చాలా ఎక్కువగానే కనిపిస్తుంది. అయితే, సిగరెట్ తాగటం వలన ఉపిరితిత్తులు దెబ్బ తింటాయి. పొగ తాగే వారే కాదు.. ఆ సమయంలో అక్కడ ఉన్న వారికి నష్టం కలుగుతుంది. అయితే, సిగరెట్ తాగే అలవాటు ఉన్నవారు ఆరోగ్యాన్ని కాపాడు కోవటానికి .. ప్రధానంగా ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం ప్రకృతి వైద్యులు కొన్ని సూచనలు చేస్తున్నారు. అందులో భాగంగా నాలుగు వారాల పాటు బాదం పప్పును తొక్కతో తీసుకోవాలని సూచించారు. దీని ద్వారా నాలుగు వారాలు బాదం పప్పు నానబెట్టి తొక్కతో తింటే వారిలో మార్పు వస్తుందని చెబుతున్నారు. దీంతో.. ఫ్రీ రాడికల్స్ డామేజ్ కంట్రోల్ తో పాటుగా.. ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గుతుందని వివరిస్తున్నారు. ఈ బాదం పప్పు 35 శాతం వరకు ఊపిరితిత్తులను రక్షిస్తాయని విశ్లేషించారు. 22 రకాల యాంటి ఆక్సిడెంట్స్ బాదం పప్పులో ఉన్నాయని చెబుతున్నారు. సిగరెట్ తాగే వారిలో గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని.. బాదం పప్పు ద్వారా గుండె కు మేలు జరుగుతుందని వివరిస్తున్నారు. పొగ తాగటం ద్వారా గుండె మీద ప్రభావం ఉండటంతో బాదం పప్పు మేలు చేస్తుంది. శరీరంలోని ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ తగ్గి బాదం పప్పు ద్వారా మంచి కొవ్వు పెరుగుతుందని చెబుతున్నారు. ఇక.. షుగరు ఉన్నవారికి సైతం బాదం పప్పు అద్భుతంగా పని చేస్తుంది. ఇందులో ఉండే మెగ్నీషియం ప్యాంక్రియాస్ ను రక్షిస్తాయి. హైప్రొటీన్ ఉండటం వలన శరీరానికి మేలు చేస్తుంది. దీంతో, రెండు వారాల నుంచి 3 నెలల తర్వాత మీ ఊపిరితిత్తులు మునుపటి కంటే స్పష్టంగా బలంగా మారుతాయి. మీ రక్త ప్రసరణ మెరుగవుతుంది వ్యాయామం చేయగలుగుతారు. సిగరెట్ మానేసిన 3 నుంచి 6 నెలలలోపు సులభంగా శ్వాస తీసుకోవడం ప్రారంభిస్తారు. మీ శక్తి పెరగడం ప్రారంభమవుతుంది జలుబు, ఇతర వ్యాధులను తగ్గించడంలో సహాయం లభిస్తుంది. ఒక సంవత్సరం తర్వాత గుండె జబ్బులు వచ్చే ప్రమాదం సగానికి పైగా తగ్గిపోతుంది. ఇలా బాదం పప్పు రెగ్యులర్ గా తీసుకోవటం ద్వారా సిగరెట్ తాగే వారికి ఆరోగ్య పరంగా మేలు జరుగుతుంది.



# చలికాలం.. గుండెకు ముప్పు తెచ్చే ఆహారాలు ఇవే!

శీతాకాలంలో గుండె ఆరోగ్యం ఎక్కువగా ప్రభావితమవుతుంది. అందువల్ల, ఈ సీజన్‌లో మీ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యం. గుండెను బలహీనపరిచే ఆహారాలను ఎక్కువగా తీసుకోకపోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు..ఇంటర్నెట్ డెస్క్: శీతాకాలంలో గుండె ఆరోగ్యం ఎక్కువగా ప్రభావితమవుతుంది. అందుకే ఈ సీజన్‌లో మనం తినే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. శీతాకాలంలో కొన్ని ఆహారాలు గుండెను బలహీనపరుస్తాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. చలి కాలంలో శరీర జీవక్రియ (మెటబాలిజం) మందగిస్తుంది. ఈ సమయంలో ఎక్కువగా ఆయిల్ ఫుడ్స్, కారంగా, ఉప్పగా ఉండే ఆహారం తీసుకుంటే గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో గుండె జబ్బుల ప్రమాదం ఎక్కువ అవుతుంది. కాబట్టి, ఈ సీజన్‌లో గుండెకు ముప్పు తెచ్చే ఈ మూడు ఆహారాలను తినకపోవడం మంచిదని సూచిస్తున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..శీతాకాలంలో గుండెను బలహీనపరచే 3 ఆహారాలువేయించిన, కారంగా ఉండే ఆహారాలు: ఇవి రక్తపోటును పెంచి, కొలెస్ట్రాల్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందుకే వీటికి దూరంగా ఉండటం మంచిదని నిపుణులు చెబుతున్నారు.ఎక్కువ ఉప్పు, తీపి ఉన్న ఆహారాలు: అధిక ఉప్పు తీసుకోవడం వల్ల గుండెపై భారం పెరుగుతుంది. కాబట్టి, వీటిని తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎర్ర మాంసం (రెడ్ మీట్): ఇది జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందువల్ల గుండెకు హానికరమని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఈ ఆహారాలను తరచుగా తీసుకోవడం వల్ల రక్తప్రసరణ మందగించి, గుండెపై అదనపు ఒత్తిడి పడుతుంది. కాబట్టి, ఈ ఆహారాలకు దూరంగా ఉండటం మంచిదని సూచిస్తున్నారు. గుండె ఆరోగ్యానికి ఏం తినాలి?గుండెను బలంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.నారింజ, ఆపిల్ వంటి కాలానుగుణ పండ్లుఆకుకూరలు, ఇతర కూరగాయలు ఓట్స్, తృణధాన్యాలు చేపలు, పప్పుధాన్యాలు, గింజలు ఒమేగా-3 ఉన్న ఆహారం.గుండె ఆరోగ్యానికి మరికొన్ని ముఖ్యమైన సూచనలు రోజూ తేలికపాటి వ్యాయామం చేయండితగినంత నీరు తాగండి 7-8 గంటలు నిద్రపోండి ఒత్తిడిని తగ్గించుకోండి ధూమపానం, మద్యం మానేయండి బీపీ, షుగర్ తరచుగా చెక్ చేయించుకోండి.



# సంక్రాంతికి భోగి పండ్లు.. మనం తినే రేగు పండ్లు, ఔషధాల గనిగా ఎలా మారాయి?



భోగి పండుగ వచ్చిందంటే... భోగి మంటలు, ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు, వాటి మధ్యలో చిన్నారుల నవ్వులు గుర్తుకు వస్తాయి. ఆ చిన్నారులపై భోగి పండ్ల పోయడం వెనక ఉన్న ఆచారం కేవలం సంప్రదాయం మాత్రమే కాదు... ఆరోగ్యంతో ముడిపడ్డ ఒక గొప్ప శాస్త్రమనే చెప్పాలి. రేగుపండ్లు, చెరకు ముక్కలు, పూలు, నాణేలు కలిపి పిల్లలపై పోయడం ద్వారా వారికి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, బలాన్ని కోరుతూ పెద్దలు ఆశీర్వదిస్తారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆచారం వెనక ఉన్న ఔషధ విలువలను ఇప్పుడు వైద్య నిపుణులే అంగీకరిస్తున్నారు. రేగుపండ్లు తీపి, పులుపు, వగరు కలిసిన రుచితో పిల్లలకే కాదు పెద్దలకూ ఇష్టమైన పండు. అయితే ఇవి రుచితోనే కాదు... శరీరానికి అవసరమైన పోషకాలతో ఒక ఔషధాల గనిలా పనిచేస్తాయి. రేగులో సహజంగా ఉండే రోగనిరోధక గుణాలు శరీరంలో వ్యాధులతో పోరాడే శక్తిని పెంచుతాయి. చిన్న పిల్లల్లో తరచూ వచ్చే జలుబు, దగ్గు, జ్వరాల నుంచి రక్షణ కల్పించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే భోగి పండ్లలో రేగుపండ్లకు ముఖ్య స్థానం ఉంటుంది. ఈ పండ్లు మెదడును ప్రశాంతంగా ఉంచడంలోనూ సహాయపడతాయి. నిద్ర సరిగ్గా పట్టని వారు, ఎక్కువగా ఆందోళనకు గురయ్యేవారు రేగుపండ్లు తీసుకుంటే మనస్సుకు హాయిగా ఉంటుందని పెద్దలు చెప్పడం వెనుక కారణం ఇదే. చిన్నారుల్లో చలాకీతనం, ఏకాగ్రత పెరగడానికి కూడా ఇవి దోహదపడతాయి. అందుకే బోగి పండ్లు పిల్లలపై పోసేటప్పుడు "బుద్ధి, బలం పెరగాలి" అని ఆశీర్వదిస్తారు. పండుగ తేదీపై గందరగోళం" మరిన్ని కనుగొనండి ఆరోగ్యాన్ని ఆరోగ్యం ఆరోగ్యానికి ఆరోగ్యంతో ఆరోగ్య జాతీయ వార్తల సేవలు లైఫ్ స్టైల్ గైడ్ జీర్ణాశయ ఆరోగ్యానికి రేగుపండ్లు ఎంతో మేలు చేస్తాయి. వీటిలో ఉండే పీచు కడుపు పనితీరును మెరుగుపరచి అజీర్తి, పొట్టమంట, నోటి పుండ్లు వంటి సమస్యలను తగ్గిస్తుంది. పిల్లలైనా, పెద్దలైనా తరచూ ఎదుర్కొనే కడుపు సమస్యలకు ఇది సహజ పరిష్కారం. ఆకలి నియంత్రణలో ఉండడంతో బరువు పెరగకుండా చూసే గుణం కూడా వీటిలో ఉంది. చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా రేగు పండ్లు ఉపయోగపడతాయి. రక్తాన్ని శుద్ధి చేసే గుణం ఉండటంతో ముఖంపై మచ్చలు తగ్గి చర్మం కాంతివంతంగా మారుతుంది. జుట్టు రాలడం తగ్గి బలం పెరుగుతుంది. పిల్లల్లో చర్మ సమస్యలు రాకుండా, పెద్దల్లో ముందస్తు వృద్ధాప్య లక్షణాలు దరిచేరకుండా చేయడంలో ఇవి సహాయపడతాయి. రేగుపండ్లలో ఉండే ఖనిజాలు ఎముకలను దృఢంగా ఉంచుతాయి. పిల్లల ఎదుగుదలకు, పెద్దల్లో కీళ్ల నొప్పులు తగ్గడానికి ఇవి ఉపయోగపడతాయి. మహిళల్లో నెలసరి సమస్యలు, వయస్సు పెరిగే దశలో వచ్చే శారీరక ఇబ్బందులకు కూడా ఇవి ఉపశమనం ఇస్తాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే భోగి పండ్లు కేవలం పండుగ ఆచారం కాదు... చిన్నారుల నుంచి పెద్దల వరకూ ఆరోగ్యాన్ని కాపాడే ఒక సంపూర్ణ ఆరోగ్య సంప్రదాయం అని చెప్పొచ్చు.

# సంక్రాంతి శుభక్రాంతి



సూర్యుడు ఒక రాశి నుంచి మరొక రాశికి మారడాన్ని 'సంక్రమణం' అంటారు. అలా మకర రాశిలో ప్రవేశించే శుభ సందర్భం... మకర సంక్రమణం. ఆ రోజు నుంచే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభంఅవుతుంది. సంక్రాంతి అనే పదంలో 'సం' అంటే శుభం, 'క్రాంతి' అంటే పరివర్తన లేదా విప్లవం. 'సంక్రాంతి' అంటే శుభ పరివర్తన కలిగే రోజు.సకల జీవరాశికి ప్రాణాధారం సూర్యుడు. ఆయన అనుగ్రహం లేకపోతే ప్రాణికోటికి మనుగడ లేదు. కాబట్టి ఆయనకు నిరంతరం మనం కృతజ్ఞతలు తెలుపుకొంటూ ఉండాలి. మకర సంక్రాంతి రోజున... అప్పటివరకూ దక్షిణంవైపు ప్రయాణించిన సూర్యుడు తన దిశను మార్చుకొని ఉత్తరంవైపు సంచారం ఆరంభిస్తాడు. సూర్యుడి గమనం మారడం వల్ల వాతావరణంలో మార్పులు సంభవిస్తాయి. సూర్యుడు నిరంతరం జ్వలిస్తూ సమస్త విశ్వానికి మేలు చేకూరుస్తాడు. అందరికీ ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాడు. ఇదంతా చేసేది తానే అనుకోకుండానే... దీన్నంతటినీ ఆయన నిర్వహిస్తాడు. ఈ గుణాలను మనలో పెంపొందించుకుంటే అహంకారానికి తావు ఉండదు.సమతుల్యత కావాలి...మకర సంక్రాంతి విశిష్టమైన పండుగ. పండిన పంటలు ఇంటికి చేరే సమయంలో... నిర్వహించుకొనే వేడుక. మనకు ఆహారాన్ని ప్రసాదించే నేల తల్లికి కృతజ్ఞతలు తెలుపుకొనే సందర్భం. మిగిలిన పండుగలన్నిటినీ మనం చంద్రుడి గమనం ఆధారంగా... చాంద్రమాన పద్ధతిలో జరుపుకొంటాం. కానీ సంక్రాంతి సూర్య గమనం ఆధారంగా, సౌరమానం ప్రకారం జరుపుకొనే పండుగ. సూర్య చంద్రుల గమన ప్రభావం మనమీద బాహ్యాపరంగానే కాదు... మన అంతర్గత సూక్ష్మ శరీర వ్యవస్థ మీద కూడా ఉంటుంది. మనలో ఎడమవైపు ఇడానాడి అంటే చంద్రనాడి, కుడివైపు పింగళనాడి అంటే సూర్యనాడి ఉంటాయి. సూర్యనాడి క్రియా శక్తిని, చంద్రనాడి ఇచ్ఛాశక్తిని సూచిస్తాయి. మనం మన శక్తికి మించిన పని చేసినప్పుడు లేదా అతిగా ఆలోచిస్తున్నప్పుడు... కుడిపార్శ్వం మీద... అంటే సూర్యనాడి మీద భారం పడుతుంది. అలాగని ఏ పనీ చేయాలనే కోరిక లేకుండా, ఎప్పుడూ సోమరితనంతో ఉండేవారిలో ఎడమ పార్శ్వానికి అంటే చంద్రనాడికి సమస్యలు వస్తాయి. ధ్యానం ద్వారా సూర్యనాడిని, చంద్రనాడిని సమతుల్య స్థితిలో ఉంచుకోవాలి. ఇది సహజయోగ ధ్యానం ద్వారా సాధ్యమవుతుంది .ఆప్యాయతను పంచే సంకేతం మన దేశంలోని పలు రాష్ట్రాల్లో, ప్రత్యేకించి పల్లె ప్రాంతాల్లో సంక్రాంతిని ప్రధానమైన పండుగగా ఘనంగా నిర్వహిస్తారు. మొదటిరోజున భోగి, రెండోరోజున మకర సంక్రాంతి, మూడో రోజున కనుమ పండుగలను జరుపుకొంటారు. ఏడాదంతా కష్టపడి పండించిన ధాన్యం సంక్రాంతి సమయానికి పొలాల నుంచి ఇళ్ళకు చేరుకుంటుంది. ధాన్య లక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి గుమ్మాలను మామిడి తోరణాలతో, పూల దండలతో అలంకరిస్తారు. వాకిళ్ళలో అందమైన రంగవల్లులు దిద్దుతారు. ఆ ముగ్గులలో ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను పెడతారు. కొత్త బియ్యంతో పొంగలి చేసి, నైవేద్యాలు పెడతారు. అందుకే ఈ పండుగను 'పొంగల్' అని కూడా పిలుస్తారు. సంక్రాంతి పండుగ రోజున చాలా రాష్ట్రాల్లో నువ్వులు, బెల్లంతో పిండి వంటలు చేస్తారు. ఇది ఎంతో శాస్త్రీయమైన సంప్రదాయం. సూర్యరశ్మిలోని అతి ఉష్ణం కోపాన్ని పెంచుతుంది, దానివల్ల మాటల్లో కరుకుదనం ఏర్పడుతుంది. కాబట్టి తియ్యని బెల్లాన్ని నువ్వులతో కలిపి ఇతరులకు పంచడం వల్ల ఆత్మీయత పెరిగి, మాటల్లో మాధుర్యం వెల్లివిరుస్తుందని పెద్దలు చెప్పారు. అంటే ఇతరులకు ఆప్యాయతను పంచే ఒక సంకేతం ఇది. జానపద కళా సంప్రదాయాలైన గంగిరెద్దుల ఆట, హరిదాసుల కీర్తనలు లాంటివి ఇప్పటికీ సజీవంగానే ఉన్నాయి. కనుమ రైతులకు అత్యంత ప్రీతిపాత్రమైనది. కృషి వ్యవస్థకు మూలాధారమైన పశువులకు కృతజ్ఞతతో పూజలు చేయడం ఆనవాయితీ. నిర్మితమైనది కాబట్టి... సహజయోగ సాధన ద్వారా మనం సమతుల్య స్థితిలో ఉంటూ, ప్రకృతితో మమేకం కావాలి. ప్రకృతి ధర్మాలను అనుసరించాలి. మనలో ఆధ్యాత్మికతను అభివృద్ధి చేసుకోవాలి.

# బ్లేజర్స్ భేష్

ఉద్యోగినులు సౌకర్యంగా, హుందాగా కనిపించే బ్లేజర్స్‌ను ఆఫీస్ వేర్‌గా ఎంచుకుంటున్నారు. వాటి ఎంపికలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే, బ్లేజర్స్‌లో మరింత భేషుగ్గా కనిపించవచ్చు.ఇలా ధరించాలిబ్లేజర్స్‌ను టీ షర్ట్‌తో కలిపి ధరించవచ్చు. సాదా రంగు టీ షర్ట్స్ బ్లేజర్లకు సూటవుతాయిబ్లేజర్స్‌తో స్కర్ట్‌ను కూడా మ్యాచ్ చేయవచ్చు. అయితే రెండింటి రంగులూ ఇంచుమించు ఒకేలా ఉండేలా చూసుకోవాలి అలాగే ఫిట్టింగ్ పర్‌ఫెక్ట్‌గా ఉండేలా చూసుకోవాలిజీన్స్, టీ షర్ట్‌లతో కలిపి బ్లేజర్‌ను ధరించవచ్చుఅదనపు ఆకర్షణ కోసం మెడలో స్కార్ఫ్ కూడా వేసుకోవచ్చుక్రాప్ టాప్‌తో కూడా బ్లేజర్‌ను మ్యాచ్ చేయవచ్చు.యాక్సెసరీస్‌బ్లేజర్‌తో పెన్సిల్ హీల్, ఫార్మల్ షూస్ వేసుకోవచ్చుచెవులకు స్టడ్స్, చేతికి వాచ్ తప్పనిసరిఆభరణాలు అవసరం లేదు స్కర్ట్‌తో మ్యాచ్ చేసినప్పుడు, మెడలో సన్నని చైన్ వేసుకోవచ్చుమేకప్ ఇలా లేత రంగు లిప్‌స్టిక్ ఎంచుకోవా లి బ్రష్, ఐ షాడో వీలైనంత తగ్గించాలిన్యాచురల్ మేక్‌పకు ప్రాధాన్యం ఇవ్వాలి చేతి వేళ్ల గోళ్లు గ్రూమింగ్ చేసుకుని ఉండాలి.






# న్యూజిలాండ్ జట్టులో భారత ఆటగాడు.. సూపర్ స్టార్ రజనీ ఫ్యాన్!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి ముందు మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్ కోసం న్యూజిలాండ్ క్రికెట్ టీమ్ భారత పర్యటనకు వచ్చింది. జనవరి 11న వడోదర వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో కివీస్ టూర్ ప్రారంభం కానుంది. ఇప్పటికే న్యూజిలాండ్ భారత్ చేరి ప్రాక్టీస్ మొదలుపెట్టింది. ఈ వన్డే సిరీస్‌కు న్యూజిలాండ్ కీలక ఆటగాళ్లు మిచెల్ సాంట్నర్, టామ్ లాథమ్, రచిన్ రవీంద్రలు దూరంగా ఉన్నారు. దాంతో మైఖేల్ బ్రేస్‌వెల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు దక్కాయి.అయితే భారత్‌తో తలపడే న్యూజిలాండ్ వన్డే జట్టులో భారత సంతతికి చెందిన ఆదిత్య అశోక్ చోటు దక్కించుకున్నాడు. అతని స్వస్థలం తమిళనాడులోని వేలూరు. ఆదిత్యకు 4 ఏళ్లు ఉన్నప్పుడే అతని తల్లిదండ్రులు న్యూజిలాండ్‌కు వలస వెళ్లారు.ఆదిత్యకు తన తాతతో చక్కటి అనుబంధం ఉంది. మరణించిన తన తాతకు గుర్తుగా





బౌలింగ్ చేసే తన చేతిపై సూపర్ స్టార్ రజనీకాంత్ 'నా దారి రహదారి'అనే డైలాగ్‌ను తమిళ అక్షరాలతో టాటూ వేయించుకున్నాడు. ఈ సినిమాను ఆదిత్య తన తాతతో కలిసి చూశాడు.23 ఏళ్ల ఆదిత్య అశోక్ తన సెలవు దినాల్లో తరచూ భారత్‌కు వచ్చేవాడు. అయితే గతేడాది పర్యటన మాత్రం అతనికి ప్రత్యేకంగా నిలిచిపోయింది. కొన్ని వారాలపాటు చెన్నైలోని సీఎస్‌కే అకాడమీలో అతను కొంతకాలం శిక్షణ తీసుకున్నాడు. దాంతో అతనికి ఇక్కడి పిచ్ కండిషన్స్‌పై పట్టు లభించింది. ఈ క్రమంలోనే న్యూజిలాండ్ క్రికెట్ బోర్డ్ ఆదిత్య అశోక్‌కు అవకాశం కల్పించింది.'ముందుగా నేను చెన్నై అనుభవం గురించి మాట్లాడాలనుకుంటున్నాను. అలాంటి అవకాశం రావడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నా. నేను ఇక్కడ చాలా విషయాలు నేర్చుకున్నా. బ్లాక్ సాయిల్ పిచ్, రెడ్ సాయిల్ పిచ్‌లపై నాకు మంచి అవగాహన వచ్చింది. అవి ఎలా ప్రవర్తిస్తాయో ఒక అంచనా ఏర్పడింది. చెన్నైలో శ్రీరామ్ కృష్ణమూర్తితో కలిసి ఆడటం మంచి అనుభవాన్ని ఇచ్చింది. అందుకు నేను కృతజ్ఞుడిని.ఆల్‌టైమ్ ఫేవరేట్ స్పిన్నర్ ఎవరంటే.. షేన్ వార్న్ అని చెబుతా. షేన్ వార్న్ కాదని చెప్పడం కష్టం. కానీ న్యూజిలాండ్‌లో పెరగడటం వల్ల ఇష్ సోధీ బౌలింగ్‌ను ఇష్టపడేవాడిని. ప్రస్తుతం అతనితో నాకు చక్కటి అనుబంధం ఉంది. ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. అతను నాకు పెద్దన్నలాంటోడు. ఆయన ఆటను చూస్తూ నేను పెరిగాను. అలానే నా ప్రస్తుత మెంటార్ తరుణ్‌ను కూడా దగ్గర నుంచి చూసే అవకాశం రావడం నా అదృష్టం.'అని అశోక్ ఆదిత్య చెప్పుకొచ్చాడు.

# శ్రీలంక బ్యాటింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ కోచ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి ముందు శ్రీలంక క్రికెట్ బోర్డు(ాఒఅ) తమ జట్టు కోచింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా శ్రీలంక నూతన బ్యాటింగ్ కోచ్‌గా భారత మాజీ బ్యాటింగ్ విక్రమ్ రాథోడ్‌ను నియమించింది. ఇప్పటికే శ్రీలంక ఫీల్డింగ్ కోచ్‌గా భారత మాజీ ఫీల్డింగ్ కోచ్ ఆర్ శ్రీధర్‌ను నియమించిన సంగతి తెలిసిందే. తాజాగా విక్రమ్ రాథోడ్ ఈ జాబితాలో చేరాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన భారత జట్టులో విక్రమ్ రాథోడ్, ఆర్ శ్రీధర్ భాగంగా ఉన్నారు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తున్న విక్రమ్ రాథోడ్ జనవరి 15న శ్రీలంక జట్టులో బ్యాటింగ్ కోచ్‌గా చేరనున్నాడు. విక్రమ్ రాథోడ్ 2019 నుంచి 2024 వరకు భారత జట్టు బ్యాటింగ్ కోచ్‌గా సేవలందించాడు. ఆ సమయంలో భారత్ వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ చేరడంతో పాటు ఐసీసీ టీ20



ప్రపంచకప్ 2024 గెలిచింది.ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8వరకు భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న సంగతి తెలిసిందే. శ్రీలంక తమ లీగ్ మ్యాచ్‌లను సొంతగడ్డపైనే ఆడనుంది. ఈ క్రమంలోనే శ్రీలంక క్రికెట్ బోర్డు భారత కోచ్‌లకు ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది.ఇప్పటికే బౌలింగ్ కన్సల్టెంట్‌గా ఆ దేశ దిగ్గజ పేసర్ లసిత్ మలింగాను నియమించింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ టోర్నీకి సన్నాహకంగా పాకిస్థాన్‌తో శ్రీలంక మూడు టీ20ల సిరీస్ ఆడుతుంది. తొలి మ్యాచ్‌లో ఓడిన శ్రీలంక శుక్రవారం జరిగే రెండో టీ20లో గెలవాలనే కసితో ఉంది. ప్రపంచకప్‌లో శ్రీలంక తమ తొలి మ్యాచ్‌లో ఫిబ్రవరి 8న ఐర్లాండ్‌తో తలపడనుంది.

# నీ అవ్వ..నన్నే తప్పిస్తారా వరల్డ్ రికార్డ్‌తో రుతురాజ్ గైక్వాడ్ అరాచకం!

న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ఎంపికవ్వని రుతురాజ్ గైక్వాడ్.. తన బ్యాట్‌తోనే సెలెక్టర్లకు సమాధానమిచ్చాడు. విధ్వంసకర శతకంతో చెలరేగి వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. 'నీ అవ్వ నన్నే తప్పిస్తారా?' అని బౌలర్లను శతక్కొట్టాడు. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా గురువారం గోవాతో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ విధ్వంసకర సెంచరీతో అరాచకం సృష్టించాడు. తద్వారా లిస్ట్-ఏ క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 20 శతకాలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను విరాట్ కోహ్లీ, బాబర్ ఆజామ్ ఆల్‌టైమ్ రికార్డ్‌లను బద్దలుకొట్టాడు.శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్ గాయాల నేపథ్యంలో సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా పిలుపును అందుకున్న రుతురాజ్ గైక్వాడ్.. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో నాలుగో స్థానంలో బరిలోకి దిగాడు. తొలి వన్డేలో విఫలమైనా..రెండో వన్డేలో సెంచరీతో చెలరేగాడు. మూడో వన్డేలో అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అయితే గిల్, అయ్యర్ అందుబాటులోకి రావడంతో న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ నుంచి రుతురాజ్ ఉద్వాసనకు గురయ్యాడు.ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. రాబిన్ ఊతప్ప అయితే.. భారత సెలెక్టర్లపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముంబై, ఢిల్లీ, పంజాబ్ ఆటగాళ్లకే భారత జట్టులో సుస్థిరం స్థానం ఉంటుందని, రుతురాజ్‌కు అన్యాం జరిగిందని మండిపడ్డాడు.రుతురాజ్ గైక్వాడ్ మాత్రం సెలెక్టర్ల నిర్ణయంపై స్పందించలేదు. మౌనంగా తన బ్యాట్‌తోనే వారికి దిమ్మతిరిగే బదులిచ్చాడు. గోవాతో మ్యాచ్‌లో 2 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న మహారాష్ట్రను రుతురాజ్ సెంచరీతో ఆదుకున్నాడు. 131 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 134 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దాంతో మహారాష్ట్ర 249 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ చేసి 3 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇది రుతురాజ్ గైక్వాడ్‌కు 20వ లిస్ట్-ఏ సెంచరీ.అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా రుతురాజ్ నిలిచాడు. 95 ఇన్నింగ్స్‌ల్లోనే అతను ఈ ఫీట్ అందుకున్నాడు. ఈ క్రమంలో కోహ్లీ, బాబర్ ఆజామ్ రికార్డులను బద్దలు కొట్టాడు. 131 లిస్ట్-ఏ ఇన్నింగ్స్‌ల్లో బాబర్ ఆజామ్ 20 శతకాలు నమోదు చేయగా.. కోహ్లీ 143 ఇన్నింగ్స్‌ల్లో 20 సెంచరీలు అందుకున్నాడు.లిస్ట్-ఏ క్రికెట్‌లో కనీసం 50 ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్లలో అత్యధిక సగటు కలిగిన బ్యాటర్‌గా రుతురాజ్ గైక్వాడ్ నిలిచాడు. అతని సగటు 58.83 కాగా.. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ బెవాన్ 57.86 సగటుతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. దేశవాళీ క్రికెట్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లోనూ తన సత్తా నిరూపించుకున్నా రుతురాజ్ గైక్వాడ్‌కు అవకాశాలు ఇవ్వకపోవడంపై మాజీ క్రికెటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు రుతురాజ్ గైక్వాడ్‌ను ఎంపిక చేయాల్సిందని రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. మిడిలార్డర్‌లో అతను స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడుతాడని, అతన్ని జట్టులో కొనసాగించాల్సిందని అభిప్రాయపడ్డాడు.



# బీసీబీ ఆట కట్.. స్పాన్సర్లు వెళ్లిపోయే ఛాన్స్.. ఆందోళనలో బంగ్లా క్రికెటర్లు..




బంగ్లాదేశ్ లో హిందువులపై దాడుల నేపథ్యంలో ఐపీఎల్ నుంచి ముస్తాఫిజుర్ తొలగింపు అంశం బంగ్లాదేశ్ క్రికెట్ కు ఇబ్బందిగా మారింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న వివాదం ప్రభావం బంగ్లాదేశ్ క్రికెట్ పై గట్టిగానే పడే సూచనలున్నాయి. ఆ దేశ క్రికెట్ స్పాన్సర్స్.. స్పాన్సర్ షిప్ నుంచి వైదొలిగే అవకాశాలున్నాయి. ఇదే జరిగితే బంగ్లా క్రికెట్ ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంటుంది. ఇప్పుడు ఇదే అంశం ఆ దేశ క్రికెటర్లను ఆందోళనకు గురి చేస్తోందట.బంగ్లాదేశ్ క్రికెటర్లకు ఇండియాకు చెందిన ఎస్జీ (సన్స్పారేల్స్ గ్రీన్ ల్యాండ్స్) సంస్థ స్పాన్సర్గా వ్యవహరిస్తోంది. బంగ్లా కెప్టెన్ లిటన్ దాస్ సహా పలువురు క్రికెటర్లకు స్పాన్సర్గా ఆర్థిక అండదండలు అందిస్తోంది. అయితే, ఇండియా-బంగ్లా దేశాల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో ఇకపై బంగ్లా క్రికెటర్లకు స్పాన్సర్ చేయకూడదని ఎస్జీ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే అక్కడి క్రికెటర్లు భారీగా నష్టపోతారు. దీని ప్రభావం బంగ్లా క్రికెట్ పై ఉంటుంది. అలాగే, ఇతర స్పాన్సర్లు కూడా వెనుదిరిగే అవకాశాలున్నాయి. దీంతో తమ క్రికెట్ జట్టుకు స్పాన్సర్ షిప్ లేకపోతే.. ఆర్థిక ఇబ్బందులు తప్పవని ఆ దేశ క్రికెట్ బోర్డ్ (బీసీబీ) భావిస్తోంది.ఈ విషయంలో ప్రస్తుతం క్రికెటర్లు తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నారని ఆ బోర్డు మెంబర్ తెలిపారు. అయితే, స్పాన్సర్ షిప్ నుంచి వైదొలగడంపై ఇంకా అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. కానీ, తాజా పరిణామాలు మాత్రం ఈ నిర్ణయం తప్పదని సూచిస్తున్నాయి. ఇక.. రాబోయే టీ20 వరల్డ్ కప్ కు సంబంధించి తమ జట్టు ఇండియాలో ఆడబోదని, మరో వేదిక నిర్ణయించాలని బీసీబీ.. ఐసీసీని కోరింది. కానీ, దీనికి ఐసీసీ అంగీకరించలేదు.

# మలేషియా ఓపెన్ సెమీఫైనల్లోకి పీవీ సింధు



కౌలాలంపూర్: ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు మలేషియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీలో సెమీఫైనల్లోకి ప్రవేశించింది. శుక్రవారం క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ప్రత్యర్థి జపాన్ క్రీడాకారిణి అకనే యమగుచి గాయం వల్ల రిటైర్ అయ్యింది. దీంతో పీవీ సింధు ఎటువంటి ప్రతిఘటన లేకుండానే సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మూడు సార్లు వరల్డ్ చాంపియన్ అయిన యమగుచిపై తొలి గేమ్‌లో 21-11 తేడాతో పీవీ సింధు విక్టరీ కొట్టింది. అయితే మోకాలి బెల్ట్ పెట్టుకుని గేమ్ ఆడిన జపాన్ ప్లేయర్ తొలి గేమ్ ఓడిన తర్వాత మ్యాచ్ నుంచి తప్పుకున్నది. ప్రస్తుతం వరల్డ్ నెంబర్ 18వ స్థానంలోఉన్న సింధు..గాయం నుంచి కోలుకున్న తర్వాత తొలిసారి టోర్నమెంట్ ఆడుతున్నది.

# శ్రేయాస్ అయ్యర్ మెడికల్ ఫిట్.. కివీస్‌తో వన్డే సిరీస్‌కు లైన్ క్లియర్!

ముంబై: టీమిండియా బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ ఫుల్‌గా కోలుకున్నట్లు సమాచారం వచ్చేసింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో గాయపడ్డ అయ్యర్.. తాజాగా జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో రెండు వన్డేలు ఆడాడు. అతని ఫిట్‌నెస్ ఆధారంగా న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడేది లేనిది తేల్చాలని నిర్ణయించారు. అయితే బెంగుళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కీలకమైన అప్‌డేట్ ఇచ్చింది. శ్రేయాస్ అయ్యర్ అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడేందుకు మెడికల్‌గా ఫిట్ ఉన్నట్లు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పేర్కొన్నట్లు ఓ మీడియాలో కథనం వచ్చింది. దీంతో అతను కివీస్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడేందుకు లైన్ క్లియర్ అయ్యింది. ఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో క్యాచ్ అందుకోబోయి అయ్యర్ కిందపడ్డాడు. ఆ సమయంలో అతని మోచేయి కడుపులో వత్తేసింది. దీంతో ఉదరంలోని స్ప్లీన్ దెబ్బతిని రక్తస్రావం జరిగింది. ఆస్ట్రేలియాలోనే అతనికి సర్జరీ జరిగింది. అయితే చికిత్స నుంచి కోలుకున్న అతను విజయ్ హజారే ట్రోఫీలో ఆడాడు.






# ఆస్కార్ బరిలో ఒకే బ్యానర్ నుంచి రెండు సినిమాలు

ఇండియన్ సినిమాలు మరోసారి ఇంటర్నేషనల్ వేదికపై తన సత్తా చాటాయి. ఇండియన్ సినీ హిస్టరీలో గర్వించదగ్గ నిర్మాణ సంస్థగా ఎదిగిన హోంబలే ఫిల్మ్స్ ఇప్పుడు మరో మైలురాయిని అందుకుంది. ఈ బ్యానర్ లో రూపొందిన రెండు సినిమాలు ఆస్కార్ అవార్డుల రేసులోకి వచ్చాయి. అవే రిషబ్ శెట్టి నటించిన కాంతార చాప్టర్1 మరియు మహావతార్ నరసింహా సినిమాలు. కాంతార1, మహావతార్ నరసింహా సినిమాలు ఆస్కార్ ఉత్తమ చిత్రం కేటగిరీలో జనరల్ ఎంట్రీ లిస్ట్ లో స్థానం సంపాదించుకున్నాయి. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ రిలీజ్ చేసిన లిస్ట్ లో ఈ రెండు సినిమాల పేర్లు ఉన్నాయి. 98వ అకాడమీ అవార్డుల కోసం పరిశీలనకు అర్హత పొందిన 201 ఫీచర్ ఫిల్మ్స్ లిస్ట్ లో ఈ రెండు సినిమాలు చోటు దక్కించుకోవడం విశేషం. దాంతో పాటూ ఉత్తమ నటీనటులు, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ ప్రొడ్యూసర్, బెస్ట్ స్క్రీన్ ప్లే, బెస్ట్ సినిమాటోగ్రఫీ లాంటి తదిత కేటగిరీల్లో కూడా ఈ రెండు సినిమాలు పోటీ పడనున్నాయి. హోంబలే ఫిల్మ్స్ కు ఇది చాలా గర్వకారణం. ఈ ఇయర్ ఆస్కార్ జనరల్ లిస్ట్ లో ఐదు ఇండియన్ సినిమాలు చోటు దక్కించుకుంటే అందులో రెండు సినిమాలు ఈ నిర్మాణ సంస్థకు చెందినవే కావడం విశేషం. ఈ విషయాన్ని వెల్లడిస్తూ హోంబలే ఫిల్మ్స్ ఎక్స్‌లో ఆస్కార్ కు రెండు అడుగుల దూరంలో ఉన్నామని తెలిపింది. 5 ఇండియన్ సినిమాల్లో రెండు హోంబలే నుంచే 98వ ఆస్కార్ అవార్డుల వేడుక మార్చి 15, 2026న లాస్ ఏంజిల్స్ లోని డాల్బీ థియేటర్లో జరగనుండగా, ఈ అవార్డు కోసం పోటీ పడనున్న ఫైనల్ లిస్ట్ ను జనవరి 22న అనౌన్స్ చేయనున్నట్టు అకాడమీ వెల్లడించింది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు రిలీజైన సినిమాలు ఇందులో పోటీ పడనున్నాయి. కాగా ఈ కేటగిరీలో ఎంపికైన ఇండియన్ సినిమాల్లో కాంతార1, మహావతార్ నరసింహ, తన్వి ది గ్రేట్, సిస్టర్ మిడ్ నైట్, టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాలున్నాయి. మరి హోంబలే ఫిల్మ్స్ ఏదొక విభాగంలో ఆస్కార్ ను అందుకుంటుందా లేదా అనేది చూడాలి.

# ప్రభాస్ 'రాజా సాబ్'.. ఆ లుక్ ఎక్కడ బాసూ



సంక్రాంతి పండుగ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన లేటెస్ట్ మూవీ ది రాజా సాబ్. గురువారం అర్ధరాత్రి ప్రీమియర్ షోలతో థియేటర్లలో సందడి మొదలైంది. శుక్రవారం ఉదయం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా సినిమా రిలీజైంది. హారర్ ఫాంటసీ కామెడీ జోనర్ లో తెరకెక్కిన ఆ సినిమాకు మారుతి దర్శకత్వం వహించగా, భారీ అంచనాల మధ్య థియేటర్స్ లోకి వచ్చింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరో నటించిన ఆ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా కనిపించారు. రిలీజ్ కు ముందు మేకర్స్ విడుదల చేసిన ట్రైలర్లు, టీజర్లు, పోస్టర్లతో సినిమా మీద భారీ హైప్ ఏర్పడింది. ముఖ్యంగా ప్రభాస్ కు సంబంధించిన విభిన్న గెటప్ లు మూవీపై అందరిలో ఆసక్తి మరింత పెంచాయి. అయితే థియేటర్లలో సినిమా చూసిన ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. కొంత మంది ప్రేక్షకులు సినిమాలో ఎంటర్టైన్మెంట్ ఉందని ప్రశంసిస్తుంటే, మరికొందరు మాత్రం ప్రమోషన్లలో చూపించిన అంశాలు ఫైనల్ కట్ లో పూర్తిగా కనిపించలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రమోషన్లలో హైలైట్ చేసిన ప్రభాస్ ఓల్డ్ మ్యాన్ లుక్ సినిమాలో కనిపించకపోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఆ లుక్ సినిమా కథలో కీలకంగా ఉంటుందని అభిమానులు భావించగా, థియేట్రికల్ వెర్షన్ లో లేకపోవడంతో నిరాశ వ్యక్తమవుతోంది. అయితే రీసెంట్ గా రాజా సాబ్ మూవీ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి రన్ సమయంలో సినిమాకు సుమారు ఐదు నిమిషాల అదనపు ఫుటేజ్ ను యాడ్ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. దీంతో ఆ ఎక్స్ ట్రా సీన్స్ లోనే ప్రభాస్ కు సంబంధించిన మిస్సింగ్ లుక్ ఉ ంటుందేమోనని కొందరు నెటిజన్లు చెబుతున్నారు. అయితే ఆ ఫుటేజ్ ను ఎప్పుడు, ఎలా చేర్చాలనే నిర్ణయం పూర్తిగా ప్రొడక్షన్ సంస్థ చేతుల్లోనే ఉంది. ఆ విషయంలో మేకర్స్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియాల్సి ఉంది. ఇప్పటికైతే చాలా మంది అభిమానులు.. డార్లింగ్ ఓల్డ్ మ్యాన్ లుక్ కోసం వెయిట్ చేస్తున్నారు. మొత్తానికి ది రాజా సాబ్ భారీ అంచనాల మధ్య విడుదలై మిక్స్ డ్ టాక్ తో ముందుకు సాగుతోంది. సంక్రాంతి సెలవులు కావడంతో భారీ కలెక్షన్లపై నిర్మాతలు ఆశలు పెట్టుకున్నారు. అదనపు ఫుటేజ్ చేర్చితే.. మళ్లీ అభిమానులు కచ్చితంగా థియేటర్స్ కు వెళ్లి చూస్తారు. దీంతో ఎక్స్ ట్రా ఫుటేజ్ ను ఎప్పుడు యాడ్ చేస్తారో.. ఆ లుక్ ఎలా అలరిస్తుందో అంతా వేచి చూడాలి.

# 'పరాశక్తికి' లైన్ క్లియర్..థియేటర్లలో సందడి షురూ!

విజయ్ కథానాయకుడిగా నటించిన పొలిటికల్ ఎమోషనల్ యాక్షన్ డ్రామా 'జన నాయగన్' సినిమా చుట్టూ సెన్సార్ వివాదం తలెత్తడం, దీనిపై మేకర్స్ మద్రాస్ హైకోర్టుని ఆశ్రయించడం తెలిసిందే. తాజాగా మద్రాస్ హైకోర్టు 'జన నాయగన్' యు/ ఏ సర్టిఫికెట్ ఇవ్వాల్సిందేనని సెన్సార్ బోర్డుకు అదేశాలు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం తీర్పుని వెలువరించింది. దీంతో విజయ్ అభిమానులు అడ్డంకులు తొలగిపోయాయని సంబరాలు చేసుకుంటున్నారు. అయితే ఈ సింగిల్ జడ్జ్ తీర్పుని సవాల్ చేస్తూ సెన్సార్ బోర్డు అప్పీల్ చేసింది. మద్రాస్ హైకోర్టు చీఫ్ జస్టీస్ ధర్మాసనం ముందు అత్యవసర విచారణ కోసం రిట్ పిటీషన్ దాఖలు చేయడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే ఇదే తరహా పరిస్థితిని మరో తమిళ సినిమా ఎదుర్కొంటోంది. అదే 'పరాశక్తి'. శివ కార్తీకేయన్, జయం రవి, అధర్వ, శ్రీలీల ప్రధాన పాత్రల్లో నటించారు. సుధా కొంగర డైరెక్ట్ చేసిన ఈ మూవీని డౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఆకాష్ భాస్కరన్ నిర్మించారు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో పాన్ ఇండియా మూవీగా జనవరి 10న భారీ స్థాయిలో రిలీజ్ కానుంది. సెన్సార్ వివాదం కారణంగా ఈ సినిమా రిలీజ్ ఆగిపోయే ప్రమాదం ఉందని కోలీవుడ్ వర్గాల్లో వినిపించింది. అయితే తాజాగా ఈ సినిమాకు లైన్ క్లియర్ అయింది. ఇన్ని రోజులు సెన్సార్ సర్టిఫికెట్ జారీ విషయంలో తాత్సారం చేస్తూ వచ్చిన సెన్సార్ బోర్డ్ ఎట్టకేలకు ఈ మూవీ రిలీజ్‌కు పచ్చజెండా ఊపేసింది. ఙ/ం సర్టిఫికెట్ జారీ చేసింది. దీంతో శినవారం 'పరాశక్తి' భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ కు



అడ్డంకులు తొలగిపోయాయి. జనవరి 10న భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకున్నారు. ఇందులో భాగంగానే మేకర్స్ ఈ మూవీ ని కొన్ని రోజుల ముందే సెన్సార్ బోర్డ్‌కు పంపించారట. సినిమా చూసిన సభ్యులు ఏకంగా 23 కట్స్ విధించడమే కాకుండా అదనంగా మరిన్ని కట్స్ చేయాలని చెప్పారట. సెన్సార్ తీరుపై ఆగ్రహానికి గురైన దర్శకురాలు సుధా కొంగ సెన్సార్ సర్టిఫికెట్ కోసం ముంబయిలోని రివిజన్ కమిటీకి వెళ్లినట్టుగా తెలుస్తోంది. దీంతో అనుకున్న టైమ్‌కు 'పరాశక్తి' విడుదల కావడం కష్టమేనని కోలీవుడ్ వర్గాల్లో వినిపించింది. 1960వ దశకంలో మద్రాస్‌లో జరిగిన హిందీ వ్యతిరేకోద్యమం నేపథ్యంలో ఈ సినిమాని తెరకెక్కించారు. ఇందు కోసం ఆనాటి కాలాన్ని, పరిస్థితుల్ని రీ క్రియేట్ చేసి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ మూవీని తెరకెక్కించారు. ఆ సమయంలో జరిగిన యదార్థ సంఘటనలని తీసుకుని ఈ సినిమాలో చూపించే ప్రయత్నం చేశారు సుధా కొంగర. అవే ఇప్పుడు ఈ సినిమాకు ప్రధాన అడ్డంకిగా మారాయని, సుధా కొంగర రివిజన్ కమిటీకి వెళ్లినట్టు వార్తలు వినిపించాయి.



# నానితో ఎవరా లక్కీ భామ..?



న్యాచురల్ స్టార్ నాని సినిమా అంటే పక్కా హిట్ అనేలా ఫాం కొనసాగిస్తున్నాడు. దసరా తర్వాత నాని స్టోరీ సెలక్షన్ పంథా మారింది. ఓ పక్క అద్భుతమైన కథలతో పాటు మాస్ యాక్షన్ సినిమాలను చేస్తున్నాడు. నెక్స్ట్ ది ప్యారడైజ్ తో రాబోతున్న నాని ఆ సినిమాతో మరోసారి తన మాస్ మేనియా ఏంటో చూపించబోతున్నాడు. శ్రీకాంత్ ఓదెలతోనే నాని చేస్తున్న ఈ సినిమాపై అంచనాలు ఒక రేంజ్ లో ఉన్నాయి. నాని నెక్స్ట్ సుజీత్ డైరెక్షన్ .. ది ప్యారడైజ్ తర్వాత నాని నెక్స్ట్ సుజీత్ డైరెక్షన్ లో సినిమా లాక్ చేసుకున్నాడు. ఓజీ తర్వాత సుజీత్ చేస్తున్న సినిమా ఇదే అవ్వడం విశేషం. నానితో చేస్తున్న సినిమాతో కూడా సుజీత్ సంథింగ్ డిఫరెంట్ గా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. నాని సుజీత్ ఈ కాంబినేషన్ సినిమా ఒక రొమాంటిక్ యాక్షన్ సినిమాగా వస్తుందట. నాని సినిమాలో హీరోయిన్ పాత్రలకు మంచి స్ట్రెంత్ ఉంటుంది. ది ప్యారడైజ్ లో హీరోయిన్ ఎవరన్నది మొన్నటిదాకా సస్పెన్స్ లో ఉంచారు. ఫైనల్ గా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ ఆ లక్కీ ఛాన్స్ అందుకుంది. ఇప్పుడు సుజీత్, నాని కలయికలో వస్తున్న సినిమాలో హీరోయిన్ ఛాన్స్ ఎవరికి దక్కుతుందని డిస్కస్ చేస్తున్నారు. సుజీత్ ఒకసారి చేసిన హీరోయిన్ తో మరోసారి చేయలేదు. నాని కూడా హీరోయిన్స్ ని రిపీట్ చేయడానికి ఇష్టపడడు. కానీ అతనితో గ్యాంగ్ లీడర్ చేసిన ప్రియాంక మోహన్ ని సరిపోదా శనివారం సినిమాకు తీసుకున్నారు. అంతేకాదు పవర్ స్టార్ ఓజీ లో కూడా ప్రియాంక హీరోయిన్ గా చేసింది. సినిమాలు టాలీవుడ్ లో కొత్త హీరోయిన్స్.. ఒకవేళ ఈ ఇద్దరి కాంబినేషన్ సినిమాలో కూడా ఆమె కంఫర్టబుల్ అని ఆమెను తీసుకుంటారేమో చూడాలి. ఏది ఏమైనా నాని సినిమాలో హీరోయిన్ ఎవరైనా సరే ఆ అమ్మడికి ఇది కచ్చితంగా లక్కీ ఛాన్స్ అవుతుంది. ఐతే టాలీవుడ్ లో కొత్త హీరోయిన్స్ చాలా మంది ఎంట్రీ ఇచ్చారు. భాగ్య శ్రీ, మమితా బైజు, అనస్వర రాజన్ ఇలా కొత్త హీరోయిన్స్ ఉన్నారు. వాళ్లలో ఎవరినైనా సెలెక్ట్ చేస్తారేమో చూడాలి. నాని తో సినిమా చేసేందుకు రుక్మిణి వసంత్ కూడా ఇంట్రెస్ట్ చూపిస్తుంది. ఐతే ప్రస్తుతం అమ్మడికి ఉన్న డిమాండ్ చూస్తుంటే స్టార్ హీరోలు వరుస సినిమాలు చేసేలా ఉన్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**